# పెన్ పవర్

CELEBRATING 11TH YEAR ANNIVERSARY

ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి 11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 81 పేజీలు :12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు గురువారం 27 నవంబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE : 81 PAGES :12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE THU 27 NOVEMBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


## హాంగ్‌కాంగ్‌లోని 35 అంతస్తుల భవనంలో భారీ అగ్ని ప్రమాదం.. 13 మంది దుర్మరణం

- ఎగసిపడిన మంటలు
- వందలాది మందికి తాత్కాలిక ఆశ్రయాలను ఏర్పాటు చేసిన అధికారులు
- సంఘటన స్థలానికి చేరుకున్న 128 అగ్నిమాపక వాహనాలు, 57 అంబులెన్సులు



పెన్ పవర్ డెస్క్:హాంగ్‌కాంగ్‌లోని 35 అంతస్తుల హౌసింగ్ కాం ప్లెక్స్‌లో సంభవించిన భారీ అగ్నిప్రమాదంలో 13 మంది మృతి చెందారు. మరికొందరు మంటల్లో చిక్కుకున్నట్లు సమాచారం. సంఘటన స్థలంలోనే తొమ్మిది మంది మరణించగా,

వివరాలు 2లో..

## యాంటీ షిప్ బాలిస్టిక్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించాం

- ఈ ప్రయోగం దేశ రక్షణ సామర్థ్యాన్ని మరింతగా పెంచిందన్న రక్షణ శాఖ
- భూమిపై, సముద్రంపై ఉన్న లక్ష్యాలను కచ్చితత్వంతో ఛేదించగలదని వెల్లడి
- క్షిపణి ప్రయోగం విజయవంతం కావడంతో శాస్త్రవేత్తలకు అధ్యక్షుడు, ప్రధాని అభినందనలు



పెన్ పవర్ డెస్క్:పాకిస్థాన్ సైన్యం యాంటీ-షిప్ బాలిస్టిక్ క్షిపణిని విజయ వంతంగా పరీక్షించినట్లు ప్రకటించింది. ఈ పరీక్షను మంగళవారం

వివరాలు 2లో..



## చంద్రబాబుకు రైతుల ఉసురు తగులుతుంది

- కూటమి పాలనలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదన్న జగన్
- టన్ను రూ.30 వేలు పలికిన అరటి ఇప్పుడు రూ.2 వేలకే పరిమితమైందని ఆవేదన
- 18 నెలల్లో రైతులకు ఒక్క రూపాయి ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వలేదని విమర్శ

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో రైతుల పరిస్థితి దారుణంగా తయారైందని, కూటమి ప్రభుత్వ పాలనలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లభించడం లేదని వైసీపీ అధినేత జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా అరటి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఈరోజు తన నియోజకవర్గ పర్యటనలో భాగంగా పులివెందుల సమీపంలోని బ్రాహ్మణపల్లెలో అరటి తోటలను పరిశీలించి, రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జగన్ మీడియాతో మాట్లాడుతూ.. తమ ప్రభుత్వ హయాంలో టన్ను అరటి ధర రూ.30 వేల వరకు పలికిందని గుర్తు చేశారు. అరటి ఎగుమతుల కోసం అనంతపురం-ఢిల్లీ, తాడిపత్రి-ముంబైకి ప్రత్యేక రైళ్లను కూడా నడిపామని, కానీ ఇప్పుడు టన్ను రూ.2 వేలకు కూడా కొనేవారు లేక పంట చెట్లపైనే మాగిపోతోందని విమర్శించారు. కూటమి ప్రభుత్వానికి రైతులపై ప్రేమ లేకపోవడం వల్లే ఈ దుస్థితి ఏర్పడిందన్నారు.గత 18 నెలల

వివరాలు 2లో..




# ఏపీ అసెంబ్లీలో అదరగొట్టిన విద్యార్థులు..



## నిజమైన సభను తలపించిన 'మాక్ అసెంబ్లీ'

- రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అమరావతిలో 'మాక్ శాసనసభ'
- 175 నియోజకవర్గాల నుంచి విద్యార్థులు పాల్గొని అసెంబ్లీ కార్యకలాపాలు నిర్వహణ
- స్పీకర్ ఎన్నిక, ప్రశ్నోత్తరాలు, బిల్లుల ఆమోదంతో ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన సభ
- రెండు కీలక బిల్లులపై వాడివేడి చర్చ.. ఆందోళనకు దిగిన ప్రతిపక్ష సభ్యులు
- పిల్లల కోసం భారత రాజ్యాంగం పుస్తకాన్ని ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు



పెన్ పవర్ డెస్క్:చట్టాలు చేయడం ముఖ్యం కాదు, వాటిని పాటించడమే అత్యంత ప్రధానం. ప్రతిపక్షం లేవనెత్తిన సమస్యలకు ప్రభుత్వం నిర్మాణాత్మకంగా పరిష్కారం చూపినప్పుడే అది ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. ఈ స్ఫూర్తిని చాటుతూ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని అమరావతిలోని రాష్ట్ర శాసనసభ ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన 'ఆంధ్రప్రదేశ్ పాఠశాల శాసనసభ' ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. రాజ్యాంగ విలువలు, చట్టసభల కార్యకలాపాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్న విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వినూత్న ఆలోచనకు ఇది రూపం దాల్చింది. నిజమైన అసెంబ్లీని తలపించేలా సాగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ వాగ్ధాటితో, విషయ పరిజ్ఞానంతో అందరినీ ఆకట్టుకున్నారు.

వివరాలు 2లో..

## శంకరగుప్తం డ్రెయిన్‌పై పవన్ దృష్టి..

### అధికారులకు సున్నిత హెచ్చరిక



- కేశనపల్లి కొబ్బరి రైతులతో పవన్ ముఖాముఖి
- కోనసీమ కొబ్బరి రైతుల గొంతుకనవుతానని వ్యాఖ్య
- సంక్రాంతి తర్వాత డ్రెయిన్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ

వివరాలు 2లో..

## లెక్చరర్ కాను.. ఎమ్మెల్యే అవుతానని చెప్పి గెలిచా



- అసెంబ్లీలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు
- మాక్ అసెంబ్లీ నిర్వహించిన 175 నియోజకవర్గాల విద్యార్థులు
- మా ఎమ్మెల్యేల కన్నా మీరే బాగా చేశారన్న సీఎం చంద్రబాబు
- 28 ఏళ్లకే ఎమ్మెల్యే అయ్యానని గుర్తుచేసుకున్న సీఎం
- ఓటు హక్కు వజ్రాయుధంలాంటిదని విద్యార్థులకు పిలుపు

వివరాలు 2లో..

## ఐ-బొమ్మ రవిపై ఐదు కేసులు..

### మరో కేసులో 14 రోజుల రిమాండ్ విధించిన నాంపల్లి కోర్టు

- రెండో కేసులో కోర్టులో హాజరుపరిచిన సైబర్ క్రైమ్ పోలీసులు
- మిగిలిన మూడు కేసులకు సంబంధించి పీటీ వారెంట్ దాఖలు
- కోర్టు అనుమతితో మిగిలిన మూడు కేసుల్లోనూ అరెస్టు చూపనున్న సైబర్ క్రైమ్ పోలీసులు




పెన్ పవర్ డెస్క్:పైరసీ వెబ్‌సైట్ ఐ-బొమ్మ నిర్వాహకుడు రవికి నాంపల్లి కోర్టు మరో కేసులో 14 రోజుల రిమాండ్ విధించింది. సైబర్ క్రైమ్ పోలీసులు

వివరాలు 2లో..

## దక్షిణ కోస్తాపై వాయుగుండం ఎఫెక్ట్... ఏపీఎస్డీఎంఏ అలర్ట్

- బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన తీవ్ర అల్పపీడనం
- వాయుగుండంగా బలపడే అవకాశం
- శని, ఆదివారాల్లో కోస్తా, రాయలసీమలో భారీ వర్షాలు
- నెల్లూరు, తిరుపతి జిల్లాలకు ఈదురుగాలుల హెచ్చరిక
- మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని సూచన



వివరాలు 2లో..

## ఆర్ఎస్ఎస్ ప్రముఖుడు రామ్ లాల్ తో మంత్రి నారా లోకేశ్ సమావేశం



- ఉండవల్లి నివాసంలో జరిగిన సమావేశం
- ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ భేటీ
- దేశవ్యాప్త కార్యక్రమాలను వివరించిన రామ్ లాల్
- సమావేశంలో పాల్గొన్న పలువురు మంత్రులు

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ రా ష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) అఖిల భారతీయ సంపర్క్ ప్రముఖ్ రామ్ లాల్ తో సమావేశమయ్యారు.

వివరాలు 2లో..

## నాకు పదవి ముఖ్యం కాదు.. పార్టీయే ముఖ్యం



- ముఖ్యమంత్రి పదవి తనకు ముఖ్యం కాదన్న డీకే శివకుమార్
- పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకురావడమే తన లక్ష్యమని స్పష్టీకరణ
- అధికార మార్పిడిపై సరైన సమయంలో పార్టీయే నిర్ణయం తీసుకుంటుందని వెల్లడి
- కాంగ్రెస్‌లో వ్యక్తి పూజ కాదు.. పార్టీ పూజ మాత్రమే ఉంటుందని వ్యాఖ్య
- తమ అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోవద్దని బీజేపీ, జేడీఎస్‌కు హితవు

పెన్ పవర్ డెస్క్:కర్ణాటక రాజకీయాల్లో ముఖ్యమంత్రి మార్పుపై జరుగుతున్న చర్చల నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. తనకు ముఖ్యమంత్రి పదవి ముఖ్యం కాదని, పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావడమే తన ఏకైక లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. బుధవారం బెంగళూరులో మీడియాతో మాట్లాడిన ఆయన, పార్టీ అంతర్గత వ్యవహారాలు, భవిష్యత్ వ్యూహాలపై తన అభిప్రాయాలను

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# ముంబయి మారణహోమానికి పదిహేడేళ్లు

ముంబయిలో జరిగిన మారణహోమానికి నేటితో పదిహేడేళ్లు పూర్తయింది. 2008వ సంవత్సరంలో నవంబర్ 26వ తేదీన ముంబైలో ముష్కరులు తెగబడ్డారు. బరితెగించిన ఉగ్రమూక దేశ ఆర్థిక రాజధాని ముంబయిలో దాడులకు దిగారు. తాజ్ హెూటల్ ను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులకు పాల్పడ్డారు. అయితే ఈ దాడుల్లో ఎన్నో కుటుంబాలలో విషాదం నెలకొంది. అనేక మంది అమాయకులు ముష్కరుల చేతిలో అశువుల బాశారు. పదిహేడేళ్లవుతున్నా ముంబయి పేలుళ్ల గాయం నుంచి ఇంకా అనేక కుటుంబాలు కోలుకోలేదు.

**నవంబరు 26 2008న...**

2008 నవంబర్ 26వ తేదీన జరిగిన ఉగ్రదాడితో భారతదేశం వణికిపోయింది. ప్రపంచ దేశాలు కూడా ఈ ఉగ్రదాడి ని తీవ్రంగా ఖండించాయి. రాత్రి 9. 30 గంటలకు ముంబైలోని చత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్ రద్దీగా ఉన్న రైల్వే స్టేషన్ లో చొరబడి ఉగ్రవాదులు విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు.చత్రపతి శివాజీ టెర్మినస్ తో పాటు 12 చోట్ల ముష్కరుల దాడికి దిగారు. ఈ దాడుల్లో అనేక మంది అమాయకులు మరణించారు. ఏకే 47 తుపాకులని ఎక్కుపెట్టి జరిపిన కాల్పుల్లో 58 మంది ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి.

**కసబ్ ను ఉరి తీసినా...**

ఊహించని దాడికి ప్రజలు అక్కడి నుంచి భయంతో పరుగులు తీశారు. అక్కడి నుండి వీధుల్లోకి వెళ్లి న ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులకు తెగబడ్డారు. నారీమన్ లైట్ హౌస్ ,ఒబెరాయ్ ట్రైడెంట్, కామా హాస్పిటల్ ,తాజ్ హెూటల్, లియోపోల్డ్ కేఫ్, ఇలా వరుసగా 12 చోట్ల ఏకధాటిగా కాల్పులు, బాంబుల దాడులతో ముంబై నగరం భీతిల్లి పోయింది. దాదాపు అరవై గంటల పాటు సాగిన మారణహోమంలో 166 మంది ప్రాణాలు కోల్పోగా వేలసంఖ్యలో అమాయక ప్రజలు క్షతగాత్రులయ్యారు.మరణించిన వారిలో 18 మంది భద్రతా సిబ్బంది ఉన్నారు. లష్కరే తోయిబా కు చెందిన పది మందిలో తొమ్మిది మందిని భద్రతా సిబ్బంది మట్టుబెట్టారు. ఇక ఈ ఉగ్రదాడిలో కీలకంగా వ్యవహరించిన ఉగ్రవాది అజ్మల్ కసబ్ ను ప్రాణాలతో పట్టుకున్నారు.ఈ కేసులో కసబ్ కు ఉరి శిక్ష విధించడంతో అతన్ని ఉరి తీశారు. కానీ నేటికీ ముంబయి మారణహోమం విషాదం వందలాది కుటుంబాలను వెంటాడుతూనే ఉంది.

# ఏపీ అసెంబ్లీలో అదరగొట్టిన విద్యార్థులు..

- మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల నుంచి 175 మంది విద్యార్థులను ఎంపిక చేసి ఈ మాక్ అసెంబ్లీని నిర్వహించారు. ఇందులో ముఖ్యమంత్రిగా ఎం. లీలా గౌతమ్, ప్రతిపక్ష నేతగా సౌమ్య, ఉపముఖ్యమంత్రిగా కోడి యోగి, విద్యాశాఖ మంత్రిగా చిన్మయి, స్పీకర్‌గా స్వాతి వ్యవహరించారు. సభాపతి ఎన్నిక నుంచి బిల్లుల ఆమోదం వరకు అన్ని ప్రక్రియలను విద్యార్థులే స్వయంగా నిర్వహించారు. అధికార, ప్రతిపక్షాల మధ్య వాదోపవాదాలు, సమస్యలపై చర్చలతో సభా కార్యక్రమాలు హెూరాహెూరీగా సాగాయి.

**స్పీకర్ ఎన్నిక.. సభా గౌరవంపై హామీ**

ముందుగా ప్రొటెం స్పీకర్ ఆధ్వర్యంలో సభ ప్రారంభమైంది. జాతీయ గీతాలాపన అనంతరం స్పీకర్ ఎన్నిక ప్రక్రియ చేపట్టారు. కోడూరు ఎమ్మెల్యేగా ఉన్న విద్యార్థి కే. లోకేశ్వర్ రెడ్డి.. కుమారి స్వాతి పేరును స్పీకర్ పదవికి ప్రతిపాదించగా, మరో సభ్యుడు బి. అనిల్ కుమార్ బలపరిచారు. స్వాతి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించగానే, ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత ఆమెను గౌరవంగా స్పీకర్ కుర్చీ వద్దకు తోడ్కొని వెళ్లారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. స్పీకర్ అధికార, ప్రతిపక్షాలకు సమానమని, సభా నిర్వహణలో పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ప్రతిపక్ష నేత స్పందిస్తూ.. "ప్రభుత్వం మెజారిటీతో మా గొంతు నొక్కాలని చూస్తే, మీరే మాకు రక్షణగా నిలవాలి" అని కోరారు. దీనికి స్పీకర్ బదులిస్తూ.. "ఈ కుర్చీకి కుడి, ఎడమలు ఉండవు. కేవలం రాజ్యాంగం, సభా నియమాలు మాత్రమే ఉంటాయి. ప్రతిపక్షానికి తగిన సమయం ఇస్తాను. సభా గౌరవాన్ని కాపాడటం మనందరి బాధ్యత" అని స్పష్టం చేశారు.

**వాడివేడిగా ప్రశ్నోత్తరాలు.. మొబైల్ వ్యసనంపై చర్చ**

స్పీకర్ ఎన్నిక తర్వాత ప్రశ్నోత్తరాల సమయం, జీరో అవర్ నిర్వహించారు. వ్యవసాయం, విద్య, హెూం, క్రీడలు, పట్టణాభివృద్ధి వంటి పలు శాఖలకు సంబంధించి సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులుగా ఉన్న విద్యార్థులు సమాధానాలు ఇచ్చారు. ముఖ్యంగా, విద్యార్థుల్లో మొబైల్ వ్యసనంపై ఈ ఏడాది ఎన్ని కేసులు నమోదయ్యాయనే ప్రశ్నకు, వందల్లో కేసులు నమోదయ్యాయని విద్యాశాఖ మంత్రి తెలిపారు. బాధితులకు కౌన్సిలింగ్ ఇస్తున్నామని, డీ-అడిక్షన్ సెంటర్ల ఏర్పాటు పరిశీలనలో ఉందని చెప్పారు.
అయితే, మంత్రి సమాధానంపై ప్రతిపక్ష సభ్యుడు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "ప్రభుత్వం వద్ద కచ్చితమైన లెక్కలు లేవు. మీరు పైలట్ సెంటర్లు తెరిచేలోగా విద్యార్థుల భవిష్యత్తు స్విచ్ ఆఫ్ అయిపోతుంది" అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు. దీంతో సభలో కాసేపు గందరగోళం నెలకొంది. మంత్రి స్పందిస్తూ, "మేం విద్యార్థులను బాధితులుగా చూస్తున్నాం, మీరు అల్లరి మీద దృష్టిపెట్టారు" అంటూ బదులిచ్చారు.

**బిల్లులపై రగడ.. రంగంలోకి మార్షల్స్**

అనంతరం సభలో 'ఆంధ్రప్రదేశ్ పిల్లల ఆన్‌లైన్ భద్రత-సోషల్ మీడియా నియంత్రణ బిల్లు-2025', 'ఆంధ్రప్రదేశ్ విద్యార్థి పర్యావరణ పరిరక్షణ చట్టం-2025' అనే రెండు బిల్లులను ప్రవేశపెట్టారు. పర్యావరణ పరిరక్షణ బిల్లుపై ప్రతిపక్షం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటాలనే నిబంధన పిల్లలపై భారం మోపడమేనని ఆరోపిస్తూ ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లి నిరసన తెలిపారు.
స్పీకర్ ఎంతగా విజ్ఞప్తి చేసినా వారు వెనక్కి తగ్గకపోవడంతో మార్షల్స్‌ను పిలవాల్సి వచ్చింది. మార్షల్స్ రంగప్రవేశం చేసి ఆందోళన చేస్తున్న సభ్యులను సభ నుంచి బయటకు పంపించారు. అనంతరం మూజువాణి ఓటింగ్ ద్వారా రెండు బిల్లులకు సభ ఆమోదం తెలిపింది.

**పుస్తకావిష్కరణ.. విద్యార్థులతో మమేకమైన నేతలు**

మాక్ అసెంబ్లీ ముగిసిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు సభకు హాజరయ్యారు. పిల్లల కోసం ప్రత్యేకంగా రూపొందించిన 'భారత రాజ్యాంగం' పుస్తకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులతో కలిసి రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. మంత్రి నారా లోకేశ్ స్వయంగా విద్యార్థులకు శాసనసభ, శాసనమండలి హాళ్లను చూపించి, వాటి ప్రాముఖ్యతను వివరించారు. వారితో కలిసి భోజనం చేసి, ఫోటోలు దిగి వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ప్రజాస్వామ్య ప్రక్రియపై మరుపురాని అనుభూతిని అందించింది.

# శంకరగుప్తం డ్రెయిన్‌పై పవన్ దృష్టి..

కోనసీమ కొబ్బరి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని, వారి గొంతుకనవుతానని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భరోసా ఇచ్చారు. ఈరోజు కోనసీమ జిల్లాలో పర్యటించిన ఆయన, శంకరగుప్తం డ్రెయిన్ కారణంగా నష్టపోయిన కేశనపల్లి కొబ్బరి రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను ఓపికగా విన్నారు.కేవలం రూ.22 కోట్ల నిధులు ఇచ్చి హడావుడి చేసేందుకు తాను రాలేదని, సమస్యను మూలాల నుంచి పరిష్కరించేందుకు కృషి చేస్తానని పవన్ స్పష్టం చేశారు. సంక్రాంతి పండుగ తర్వాత కోనసీమ వ్యాప్తంగా ఉన్న డ్రెయిన్ల సమస్యపై పూర్తిస్థాయి కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. "గత వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతున్నాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రజలకు వాస్తవాలు తెలియజేస్తున్నాం. అబద్ధపు మాటలు చెబితే యువత నమ్మరు" అని ఆయన వ్యాఖ్యానించారు.ఈ సందర్భంగా శంకరగుప్తం డ్రెయిన్ సమస్యపై అధికారుల తీరును పవన్ కల్యాణ్ సున్నితంగా తప్పుబట్టారు. డ్రెయిన్ ఆక్రమణలపై అధికారులు ఎందుకు దృష్టి పెట్టలేదని ప్రశ్నించారు. గతంలో ఇరిగేషన్ నిపుణుడు రోశయ్య కమిటీ ఇచ్చిన నివేదికను ఎందుకు పక్కన పెట్టారని నిలదీశారు. రైతుల సమస్యలపై అధికారులకు పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు.

# లెక్చరర్ కాను.. ఎమ్మెల్యే అవుతానని చెప్పి గెలిచా

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ప్రాంగణంలో ఈరోజు సంవిధాన్ దివస్ (రాజ్యాంగ దినోత్సవం) వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రులు, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా 175 నియోజకవర్గాల నుంచి ఎంపికైన విద్యార్థులు నిర్వహించిన 'మాక్ అసెంబ్లీ' ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.మాక్ అసెంబ్లీని తిలకించిన అనంతరం సీఎం చంద్రబాబు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు సభను నడిపిన తీరు అద్భుతంగా ఉందని ప్రశంసించారు. "మా ఎమ్మెల్యేలు కొన్నిసార్లు తడబడతారు. కానీ, మీరు మాత్రం ఏమాత్రం తడబడకుండా ఎంతో ఆత్మవిశ్వాసంతో మాట్లాడారు. మీ ప్రతిభ అభినందనీయం" అని అన్నారు. బాధ్యత, చైతన్యం పెంచేందుకే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ సందర్భంగా తన రాజకీయ ప్రస్థానాన్ని గుర్తుచేసుకున్నారు. "28 ఏళ్లకే నేను ఎమ్మెల్యే అయ్యాను. లెక్చరర్ ఉద్యోగంలో చేరమని మా వైస్ ఛాన్సలర్ అడిగితే, నేను ఎమ్మెల్యే అవుతానని చెప్పి 1978లో గెలిచి చూపించాను" అని తెలిపారు. నిరంతర శ్రమ, సంక్షోభాలను ధైర్యంగా ఎదుర్కోవడం వల్లే తొమ్మిదిసార్లు ఎమ్మెల్యేగా, చిన్న వయసులోనే మంత్రిగా, ముఖ్యమంత్రిగా ఎదిగానని వివరించారు.రాజ్యాంగం దేశానికి ఆత్మలాంటిదని చంద్రబాబు పేర్కొన్నారు.
డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ముందుచూపుతో అద్భుతమైన రాజ్యాంగాన్ని రూపొందించారని కొనియాడారు. "రాజ్యాంగం ఎంత గొప్పదైనా దాన్ని అమలు చేసేవారు మంచివారు కాకపోతే చెడు ఫలితాలు వస్తాయి. అమలు చేసేవారు మంచివారైతే చెడు రాజ్యాంగమైనా మంచి ఫలితాలను ఇస్తుంది" అని అంబేద్కర్ చెప్పిన మాటలను ఆయన గుర్తుచేశారు. ప్రతి ఒక్కరికీ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ఒక వజ్రాయుధమని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

# యాంటీ షిప్ బాలిస్టిక్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించాం

- మొదటి పేజీ తరువాయి

స్థానిక నేవీ లాంచ్ పాడ్ నుంచి నిర్వహించినట్లు ఆ దేశ మిలిటరీ విభాగం ఇంటర్ సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్ (ఐఎస్‌పీఆర్) ఒక ప్రకటనలో తెలిపింది. ఈ క్షిపణి పరీక్ష దేశ రక్షణ సామర్థ్యాన్ని మరింతగా పెంచుతుందని పేర్కొంది.ఈ క్షిపణి భూమిపై మరియు సముద్రంపై ఉన్న లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో ఛేదించగలదని ఐఎస్‌పీఆర్ వెల్లడించింది. అంతేకాకుండా, ఇది అత్యాధునిక మార్గదర్శక సాంకేతికతతో కూడుకున్నదని తెలిపింది. ఈ క్షిపణి పరీక్ష విజయవంతం కావడం పెరుగుతున్న సాంకేతిక నైపుణ్యాన్ని ప్రతిబింబించడమే కాకుండా జాతి ప్రయోజనాలను కాపాడటంలో నేవీ యొక్క నిబద్ధతను బలోపేతం చేస్తుందని పాకిస్థాన్ నేవీ ప్రతినిధి ఒకరు తెలిపారు.
ఈ ప్రయోగం విజయవంతం కావడంతో అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ, ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు.
మే నెలలో పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. ఆ తర్వాత భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. దీని తర్వాత పాకిస్థాన్ తన రక్షణ సామర్థ్యాలను పెంపొందించుకోవడంపై దృష్టి సారించింది.

# నాకు పదవి ముఖ్యం కాదు.. పార్టీయే ముఖ్యం

- మొదటి పేజీ తరువాయి

పంచుకున్నారు."నాకు ముఖ్యమంత్రి పదవి గానీ, మరే ఇతర ఉన్నత పదవి గానీ ముఖ్యం కాదు. పార్టీలోని ప్రతి ఒక్కరితో కలిసికట్టుగా పనిచేసి, రాష్ట్రాన్ని మళ్లీ అధికారంలోకి తీసుకురావడమే ప్రధానం" అని శివకుమార్ అన్నారు. అధికార పంపకాల గురించి ఏవైనా చర్చలు జరిగితే, అవి పార్టీ నాలుగు గోడల మధ్యే జరుగుతాయని, సరైన సమయంలో పార్టీ అధిష్ఠానమే సరైన నిర్ణయం తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో వ్యక్తి పూజలకు తావులేదని, ఇక్కడ పార్టీకే ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని, తాను సామూహిక నాయకత్వాన్ని నమ్ముతానని ఆయన తెలిపారు.
ఈ సందర్భంగా ప్రతిపక్షాలపై డీకే శివకుమార్ విమర్శలు గుప్పించారు. తమ పార్టీ అంతర్గత విషయాల గురించి బీజేపీ, జేడీఎస్ నేతలు బహిరంగంగా మాట్లాడాల్సిన అవసరం లేదని, ముందు వారి సొంత సమస్యలను పరిష్కరించుకోవాలని హితవు పలికారు. "కాంగ్రెస్‌లో ఉన్నది ఒకే వర్గం, అది 'కాంగ్రెస్ వర్గం' మాత్రమే. కష్టకాలంలో పార్టీ నాకు అండగా నిలిచింది. నా గురించి ప్రతిపక్ష నేతలు ఆందోళన చెందాల్సిన పనిలేదు. నేను పక్కా కాంగ్రెస్ వాదిని" అని ఆయన అన్నారు.రానున్న 2028, 2029 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకువచ్చే వ్యూహంపై సీనియర్ నేత, ప్రజాపనుల శాఖ మంత్రి సతీశ్ జార్కిహెూళితో చర్చించినట్లు శివకుమార్ వెల్లడించారు. సతీశ్ జార్కిహెూళి పార్టీకి ఒక పెద్ద ఆస్తి అని, తామిద్దరం కలిసికట్టుగా పనిచేస్తామని చెప్పారు. "ఈ విజయం కోసం నేను ఒక్కడినే కష్టపడలేదు. మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, సిద్ధరామయ్య నాయకత్వంలో, ఎమ్మెల్యేలందరి సమష్టి కృషితో పార్టీ అధికారంలోకి వచ్చింది. ఈ విజయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది" అని ఆయన వివరించారు.ప్రతిపక్ష నేత ఆర్. అశోక్ చేసిన "శివకుమార్ వొక్కలిగలకు నాయకుడు కాదు" అనే వ్యాఖ్యపై స్పందిస్తూ, "నేను వొక్కలిగ నాయకుడినని ఎప్పుడూ చెప్పుకోలేదు. నేను కాంగ్రెస్ పార్టీ నాయకుడిని. కాకపోతే, ఆ కులంలో పుట్టానన్నది వాస్తవం. మనం కులానికి, మతానికి దూరంగా ఉండాలనుకున్నా, అవి మనల్ని వదిలిపెట్టవు" అని డీకే శివకుమార్ వ్యాఖ్యానించారు.

## హాంగ్‌కాంగ్‌లోని 35 అంతస్తుల భవనంలో భారీ అగ్ని ప్రమాదం.. 13 మంది దుర్మరణం

- మొదటి పేజీ తరువాయి

ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో నలుగురు మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. అగ్ని ప్రమాదం నుంచి బయటపడిన హౌసింగ్ కాంప్లెక్స్‌లోని వందలాది మందిని తాత్కాలిక ఆశ్రయాలకు తరలించారు.
థాయ్‌పో జిల్లాలోని ఆకాశహర్మ్యాల్లో బుధవారం మంటలు చెలరేగాయి. మంటలు వేగంగా వ్యాప్తి చెంది ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ వ్యాపించింది. ఆ నివాస సముదాయంలో సుమారు 2,000 ఇళ్లు ఉన్నాయని, అందులో కొన్ని నిర్మాణ దశలో ఉన్నాయని మీడియా కథనాలు వెల్లడించాయి.ఈ ఘటనను 4వ నెంబరు ప్రమాదంగా అధికారులు ప్రకటించారు. అత్యయిక పరిస్థితి ప్రకటించినప్పుడు భారీస్థాయిలో ఫైరింజన్లు, సిబ్బందిని మోహరించవలసి ఉంటుంది. ఈ నివాస సమదాయంలో దాదాపు 4,800 మంది నివసిస్తున్నారు. 128 అగ్నిమాపక వాహనాలు, 57 అంబులెన్సులను ఘటనా స్థలానికి తరలించారు. మంటల్లో చిక్కుకున్న వారిలో వృద్ధులు అధికంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.

## దక్షిణ కోస్తాపై వాయుగుండం ఎఫెక్ట్... ఏపీఎస్డీఎంఏ అలర్ట్

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో రానున్న రోజుల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. నైరుతి బంగాళాఖాతం, శ్రీలంక, హిందూ మహాసముద్రం పరిసర ప్రాంతాల్లో కేంద్రీకృతమైన ఈ అల్పపీడనం, ఉత్తర-వాయువ్య దిశగా కదులుతూ గురువారం నాటికి వాయుగుండంగా బలపడనుందని తెలిపింది.
ఆ తర్వాత 48 గంటల్లో ఇది మరింత బలపడి ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి తీరాల వైపు పయనించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో గురువారం నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో గంటకు 35 నుంచి 55 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని పేర్కొన్నారు. అలాగే శని, ఆదివారాల్లో కోస్తా, రాయలసీమ జిల్లాల్లో విస్తారంగా వర్షాలు పడతాయని తెలిపారు.
ఈ నేపథ్యంలో మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లరాదని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. మరోవైపు, మలక్కా జలసంధి సమీపంలో ఏర్పడిన 'సెన్యార్' అనే తుపాను ఇప్పటికే ఇండోనేషియా వద్ద తీరం దాటినట్లు అధికారులు తెలిపారు.

## ఆర్ఎస్ఎస్ ప్రముఖుడు రామ్ లాల్ తో మంత్రి నారా లోకేశ్ సమావేశం

- మొదటి పేజీ తరువాయి

బుధవారం ఉండవల్లిలోని లోకేశ్ నివాసంలో ఈ భేటీ జరిగింది. ఇది పూర్తిగా మర్యాదపూర్వక సమావేశమని మంత్రి లోకేశ్ స్వయంగా వెల్లడించారు.ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు సమీపిస్తున్న నేపథ్యంలో ఈ భేటీ జరిగినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ఆర్ఎస్ఎస్ చేపడుతున్న కార్యక్రమాలు, సంస్థ విశిష్టత గురించి రామ్ లాల్ తనకు వివరించారని లోకేశ్ పేర్కొన్నారు.రామ్ లాల్ 2006-2019 మధ్యకాలంలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా (సంస్థాగత), ఆర్ఎస్ఎస్‌లో పలు ఉన్నత పదవుల్లో పనిచేశారని లోకేశ్ గుర్తు చేసుకున్నారు. ఈ సమావేశంలో పలువురు రాష్ట్ర మంత్రులు కూడా పాల్గొన్నట్లు ఆయన తన ప్రకటనలో తెలిపారు. ఈ భేటీకి సంబంధించిన వివరాలను, ఫోటోలను లోకేశ్ సోషల్ మీడియాలో పంచుకున్నారు.
ఈ భేటీ సందర్భంగా లోకేశ్... మంగళగిరి చేనేత శాలువా కప్పి రామ్ లాల్ ను సత్కరించారు. ఆయనకు బాలల రాజ్యాంగం పుస్తకాన్ని బహూకరించారు.

## చంద్రబాబుకు రైతుల ఉసురు తగులుతుంది

- మొదటి పేజీ తరువాయి

కాలంలో రాష్ట్రంలో 16 సార్లు విపత్తులు సంభవించినా, రైతులకు ఒక్క రూపాయి కూడా ఇన్‌పుట్ సబ్సిడీ అందించలేదని జగన్ ఆరోపించారు. తమ హయాంలో సీజన్ ముగిసేలోపే పరిహారం అందించామని తెలిపారు. "వ్యవసాయం దండగ అని చంద్రబాబు నమ్ముతారు. అందుకే అన్నదాత సుఖీభవ హామీని నిలబెట్టుకోలేదు. రైతులు ఎరువులను సైతం బ్లాక్‌లో కొనుగోలు చేయాల్సిన పరిస్థితిని కల్పించారు" అని మండిప డ్డారు.అరటి మాత్రమే కాకుండా మిర్చి, పసుపు, పొగాకు వంటి ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదని జగన్ పేర్కొన్నారు. చంద్రబాబుకు రైతుల ఉసురు తప్పకుండా తగులుతుందని, ఈ కూటమి ప్రభుత్వం త్వరలోనే బంగాళాఖాతంలో కలవడం ఖాయమని ఆయన హెచ్చరించారు.


## ఐ-బొమ్మ రవిపై ఐదు కేసులు..

**మరో కేసులో 14 రోజుల రిమాండ్ విధించిన నాంపల్లి కోర్టు**

- మొదటి పేజీ తరువాయి

ఈ రోజు రవిని కోర్టులో హాజరుపరిచారు. రవిపై సైబర్ క్రైమ్ పోలీసులు ఇదివరకే 5 కేసులు నమోదు చేశారు. ప్రస్తుతం రెండో కేసులో అతడిని కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించారు.మిగిలిన మూడు కేసులకు సంబంధించి కూడా పోలీసులు పీటీ వారెంట్ దాఖలు చేశారు. కోర్టు అనుమతితో ఆ మూడు కేసుల్లోనూ అరెస్టు చూపనున్నారు. రవిని పోలీసు కస్టడీకి ఇవ్వాలంటూ పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌పై వాదనలు ముగిశాయి. ఇదివరకే పోలీసులు రవిని ఐదు రోజుల పాటు కస్టడీకి తీసుకుని విచారించారు. ఈ విచారణలో కీలక విషయాలు రాబట్టినట్లు తెలుస్తోంది.

# కలుషిత నీరు తాగేదెలా



**కొనకనమిట్ల పెన్ పవర్ నవంబర్ 26**

కొనకనమిట్ల మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలో గత 10 రోజులుగా పూర్తిగా కలుషితమైన నీరు సరఫరా అవుతున్నట్లు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.శుద్ధి లేకుండా వస్తున్న ఈ నీటిని తాగడం వల్ల ఆరోగ్య సమస్యలు,వివిధ రకాల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని వారు ఆందోళన చెందుతున్నారు.సాగర్ నీటి సరఫరా వ్యవస్థలో లోపం జరిగిందా? లేక గ్రామంలోని నీటి ట్యాంకుల పరిశుభ్రత లోపం కారణమా? అనే అంశంపై స్పష్టత లేకపోవడంతో గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్యపై అధికారులు తక్షణమే స్పందించి కారణాలను పరిశీలించి కలుషిత నీటి సరఫరాను ఆపివేసి శుభ్రమైన తాగునీరు అందించే చర్యలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

పెన్ పవర్ ప్రకాశం

# పిల్లల్లో మానవతా విలువలు పెంచాలి

**తల్లిదండ్రులకు సూచించిన ఎమ్మెల్యే ఇంటూరి**

**చుండి, తిమ్మారెడ్డిపాలెం మోడల్ స్కూల్స్ లో హాస్టల్ భవనాల పునః ప్రారంభం**

**లోకేష్ ఆధ్వర్యంలో విద్యావ్యవస్థ పటిష్టంగా తయారైంది**

**తిమ్మారెడ్డిపాలెం మోడల్ స్కూల్లో విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే**







**వలేటివారిపాలెం పెన్ పవర్ నవంబర్ 26**

పిల్లలకు చిన్నప్పటినుంచి మానవతా విలువలు నేర్పిందుకు తల్లిదండ్రులు ప్రయత్నించాలని కందుకూరు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. చుండి, తిమ్మారెడ్డిపాలెంలోని ఏపీ మోడల్ స్కూళ్లలో, బాలికల హాస్టల్ భవనాలను ఆధునికరించగా, ఎమ్మెల్యే నాగేశ్వరరావు బుధవారం వాటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇటీవల బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో, విద్యార్థులకు మానవతా విలువల పట్ల అవగాహన పెంచేందుకు కార్యక్రమం జరిగిందని గుర్తు చేశారు. విద్యార్థులను అన్ని విధాలుగా తీర్చిదిద్దేలా, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన మధ్యాహ్న భోజనం, డొక్కా సీతమ్మ పేరుతో ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించడం వెనుక లోకేష్ కృషి ఎంతో ఉందన్నారు. గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా, విద్యార్థులు పాఠశాలల్లో చేరిన రోజే బ్యాగులు, పుస్తకాలు అందించారని తెలిపారు. రాష్ట్ర విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చి, మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శంగా నిలబెట్టిన ఘనత లోకేష్ దేనని పేర్కొన్నారు . భవనాలకు రిపేర్లు, కొత్త భవనాలకు నిధులు విడుదల చేయడం, డీఎస్సీ ద్వారా కొత్తగా ఉపాధ్యాయుల నియామకం, ఇంకా మరెన్నో సంస్కరణలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. పేరెంట్స్ టీచర్స్ సమావేశాలు ఒకేసారి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం పెద్ద రికార్డుగా నమోదయిందని చెప్పారు. భారత రాజ్యాంగం పట్ల అవగాహన పెంచేందుకు ఇవాళ ప్రభుత్వం ఆధ్వర్యంలో విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహించడం పట్ల ఎమ్మెల్యే నాగేశ్వరావు గారు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులంతా చాలా చక్కగా మాక్ అసెంబ్లీ నిర్వహించారని, కందుకూరు నియోజకవర్గం నుంచి కూడా ఇద్దరు విద్యార్థులు హాజరయ్యారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. ప్రభుత్వ బాలికల హాస్టల్స్ లో చదివే విద్యార్థులకు రక్షణ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, హాస్టల్స్ పరిసర ప్రాంతాలపై నిఘా పెట్టాలని అన్ని మండలాల పోలీసు అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. తిమ్మారెడ్డిపాలెం మోడల్ స్కూల్ నందు శ్రీ సరస్వతి తల్లి విగ్రహానికి కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మధ్యాహ్న భోజనం చేశారు. ప్రతిరోజు అందుతున్న ఆహార పదార్థాల నాణ్యత విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తిమ్మారెడ్డిపాలెం గ్రామంలో రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించి అక్కడి స్టాక్ బోర్డును పరిశీలించారు. యూరియా నిల్వలు ఎంత మేరకు ఉన్నాయో, రైతులకు సరఫరా ఎలా జరుగుతోందో అధికారులను అడిగి వివరాలు సేకరించారు. రైతులకు ఎరువులు సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా, అవసరమైనంత మేరకు వెంటనే అందే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ కమిషనర్ డి. వెంకటసుబ్బయ్య, జి సి డి ఓ మమత, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బి వెంకటేశ్వర్ , లింగసముద్రం తాసిల్దార్ యం.వెంకటేశ్వర్లు, వలేటివారిపాలెం లింగసముద్రం మండలం ఎంపీడీవో శంకర్రావు, కట్టా శ్రీనివాసులు వలేటివారిపాలెం లింగసముద్రం ఎంఈఓ లు మాల్యాద్రి రెడ్డి మల్లికార్జున రావు,మాల్యాద్రి, శివ కుమార్, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహ లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం మోడల్ స్కూల్ చైర్మన్ ఉప్పుటూరి మాధవ, వసంతరావు, చుండి గ్రామ పార్టీ అధ్యక్షులు చొప్పర రాఘవులు తిమ్మారెడ్డి పాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు కేశంరెడ్డి మాల్యాద్రి, పార్టీ నాయకులు చెరువుపల్లి మాల్యాద్రి, కామినేని వీరయ్య, కామినేని అశోక్, మేకల అశోక్, కామినేని అనిల్ చొప్పర బ్రహ్మయ్య, భాస్కర్, బద్దిపూడి శికామణి, నీలం బ్రహ్మారెడ్డి, నాగిరెడ్డి, పెద్దిరెడ్డి, మధు, అడపా రంగయ్య, గాలంకి ప్రసాద్, జంపాల శివ, బోయిళ్ళ కొండనాయుడు, సోంపల్లి మనోహర్, ఉట్లపల్లి మాధవరావు, నారిబోయిన నారాయణ, కొణిదెల శీను మరియు మండలంలోని అనుబంధ సంఘాల అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొక్కే కదా.. మొలిస్తే మాకేం...



**వలేటివారిపాలెం, పెన్ పవర్ నవంబర్ 26**



చిన్న మొక్కే కదా.. ప్రభుత్వ భవనం పై మొలిస్తే మాకేం అనుకున్నారు. ప్రతి రోజూ చూస్తూ వదిలేశారు. చిన్న మర్రి మొక్క కాస్తా నేడు చెట్టులా మారి గోడలను బలహీనం చేస్తుంది. స్థానిక వలేటివారిపాలెం మండలంలో తహశీల్దార్ కార్యాలయంపై, 108 కార్యాలయంలో పై మర్రి మొక్కలు కళ్ళకు కనిపించే విధంగా మొలిచాయి. అవి చిన్న మొక్కలే కదా అని వదిలేస్తే పెరిగి పెద్దదై భవనం కూల్చే వరకు పెరుగుతూనే ఉంటుంది. కార్యాలయాలకు మాత్రం సిబ్బంది తోపాటు పలువురు రోజు వస్తూనే ఉన్నారు. స్లాబ్ కు కింద బాగా నా మొలిచిన ఈ మొక్కలు నిత్యం అధికారుల కళ్ళకు కనిపిస్తాయి. వాటిని చూస్తూనే లోనికి ప్రవేశం జరగాలి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారం ప్రభుత్వం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి మెరుగులు పెట్టారు. ప్రభుత్వ కార్యాలయాల్లో మాత్రం అధికారులు ఆ దిశగా అడుగులు వేయడం లేదు. దీనితో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్యక్రమం అపహాస్యం అవుతుంది. ఇంత జరుగుతున్నా ప్రజాప్రతినిధులు గాని సంబంధిత అధికారులు గానీ క్రింది స్థాయి అధికారులను ప్రశ్నించిన దాఖలాలు లేవు. పిచ్చి మొక్కలను తొలగించాలనే ఆలోచన మాత్రం ఆ కార్యాలయాల్లో పని చేసే వారి కి లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు చొరవ చూపి మొక్కలను తొలగించి ఆయా భవనాలకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా చూడాలి అని ప్రజానీకం కోరుతున్నారు. రాజుల సొమ్ము రాళ్ళ పాలు అన్నట్లుగా ప్రభుత్వం సొమ్ము అంటే ప్రభుత్వ అధికారులకు ప్రజా ప్రతినిధులకి సైతం చులకన భావనే.

# కందుకూరు ను ప్రకాశం జిల్లాలో కలిపిన కూటమి ప్రభుత్వంకు ధన్యవాదములు

**కందుకూరు ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ఘనత ఇంటూరి నాగేశ్వరరావు దే**

**నాడు 56 రోజులపాటు నిరసన దీక్షలు తో పాటు వివిధ నిరసనలు చేసిన పట్టించుకోని వైకాపా ప్రభుత్వం**

**జే ఏ సి కన్వీనర్ బెజవాడ ప్రసాద్**



**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 26:**


కందుకూరు ను ప్రకాశం జిల్లాలో కలపాలన్న ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష ను నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వం, కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు దేనని కందుకూరు జే ఏ సి కన్వీనర్ బెజవాడ ప్రసాద్ అన్నారు. రాష్ట్రం లో వైసీపీ ప్రభుత్యం అడ్డగోలుగా చేసిన జిల్లాల పునర్విభజన ను సరిచేసే కార్యక్రమం లో భాగం గా కొత్త జిల్లాల ఏర్పాటు, కొన్ని నియోజక వర్గాలను జిల్లాల నుండి మార్పులు చేయుటకు కూటమి ప్రభుత్యం చర్యలు తీసుకుంటున్న నేపద్యం లో కందుకూరు ప్రాంత ప్రజల ఆకాంక్షకు విరుద్ధంగా 56 రోజులు నిరసన దీక్షలు, 3 రోజులు ఆమరణ దీక్ష, కాగడా ప్రదర్శనలు, హైవే దిగ్బంధం, బంద్ లు, ప్రభుత్వ కార్యాలయాల మూసివేతలు ఎన్నివిధాలా నిరసన వ్యక్తం చేసినా నిరంకుశంగా జగన్ రెడ్డి ప్రభుత్వం నెల్లూరు జిల్లాలో కలిపిన కందుకూరును తిరిగి ప్రకాశం జిల్లా లో కలుపుటకు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరావు, జే ఏ సి లోని పార్టీలు, ప్రజాసంఘాల విజ్ఞప్తి మేరకు మంత్రి వర్గ ఉపసంఘం చేసిన సిఫార్సు కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమోదం తెలపడం కందుకూరు ప్రాంతం పైన, ప్రజల పైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, మంత్రి నారా లోకేష్ కు ఉన్న చిత్త శుద్ధికి నిదర్శనం అని బెజవాడ ప్రసాద్ అన్నారు. గతం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువగళం పాదయాత్ర కందుకూరు వచ్చిన సమయం లో నారా లోకేష్ హామీ ఇచ్చిన నేపథ్యంలో కందుకూరు ను ప్రకాశం జిల్లాలో కలుపుటకు నిర్ణయం అయిన నేపథ్యంలో కొన్ని ప్రసార మాధ్యమాల్లో నెల్లూరు జిల్లా నాయకులు కందుకూరు ను నెల్లూరు జిల్లాలో ఉంచే విధంగా ఒత్తిడి తెస్తున్నారు అని వార్తలు వస్తున్న నేపధ్యం లో ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష అయినటువంటి కందుకూరు ను ప్రకాశం జిల్లా లో ఎటువంటి ఒత్తిడులకు తలొగ్గకుండా కలపాలని కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తన శక్తి మేరకు తీవ్ర కృషిచేసి కందుకూరు ను ప్రకాశం లో కలిపేలా ఒత్తిడి తీసుకురావడం, జే ఏ సి లోని అన్ని పక్షాలను ఈ సమస్యపై దృషి సారించేలా చేయడం ఆయన పని తీరుకు నిదర్శనం అని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే అతిపెద్ద రెవిన్యూ డివిజన్ అయిన కందుకూరు ను నెల్లూరు జిల్లాలో కలిపి అతి చిన్న రెవిన్యూ డివిజన్ గా వైసీపీ ప్రభుత్వం మార్చిందని, దాని ఫలితం గా చాలా డివిజన్ ఆఫీసులు కావలి కి వెళ్ళాయని, కోర్టులో కొంతభాగం సింగరాయకొండ కు తరలిందని వాటి ఫలితంగా జనాభా రాకపోకలు తగ్గి పలు రకాల వ్యాపారాలు దెబ్బతిన్నాయని, జిల్లా కేంద్రం 120 కిలోమీటర్ల దూరంలో ఉన్నందువల్ల ప్రజలు, ఉద్యోగులు తీవ్ర అవస్థలు పడ్డారని కూటమి ప్రభుత్యం కందుకూరు ను ప్రకాశం జిల్లాలో కలపాలని తీసుకున్న నిర్ణయం ఈ ప్రాంత ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని, వైసీపీ ప్రభుత్వం, జగన్ రెడ్డి కందుకూరు ప్రజలను వంచిస్తే కూటమి ప్రభుత్యం పెద్దలు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్, ఇంటూరి నాగేశ్వరరావు లు ప్రజలకు న్యాయం చేశారని మీ అందరికీ ఈ ప్రాంత ప్రజలు ఎల్లవేళలా కృతజ్ఞులై ఉంటారని జే ఏ సి కన్వీనర్ బెజవాడ ప్రసాద్ అశాభావం వ్యక్తం చేశారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం వేడుకలు

**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 26:**



జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా, పాఠశాల ఆవరణలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ/ ఉపాధ్యాయిని బృందం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులందరూ చిత్రపటం ముందు పూలు ఉంచి, ఆయనకు నమస్కరించి, ఘనంగా గౌరవం తెలియజేశారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని విద్యార్థులకు వివరిస్తూ, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎం రమణయ్య మాట్లాడుతూ రాజ్యాంగం గొప్పతనాన్ని, డా. బి.ఆర్. అంబేద్కర్ కృషిని, ప్రతి పౌరుని హక్కులు, బాధ్యతలు రాజ్యాంగం ద్వారా ఎలా రక్షించబడుతున్నాయో వివరించారు. స్టాఫ్ సెక్రటరీ సోషల్ టీచర్లు మాట్లాడుతూ భారతదేశం ఒక సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా ఎలా ఏర్పడిందో తెలియజేశారు. తరువాత, ఈ పండుగ వాతావరణంలో విద్యార్థులకు కేక్స్ పంపిణీ చేశారు. ఉదయం 11 గంటలకు, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులందరూ కలిసి రాజ్యాంగం పట్ల తమ నిబద్ధతను తెలియజేస్తూ, రాజ్యాంగ ప్రవేశిక ప్రతిజ్ఞను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఎం రమణయ్య, స్టాఫ్ సెక్రటరీ చిత్తూరు వెంకటేశ్వర్లు , సోషల్ టీచర్లు పి ప్రసాద్ రావు , డి సుధాకర్ రావు, ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆంధ్ర హోమ్ మంత్రి గా అదరగొట్టిన గిద్దలూరు జెడ్ పి గర్ల్స్ హై స్కూల్ విద్యార్థిని రమ్య

### విద్యార్థిని ప్రతిభ చూసి సీఎం చంద్రబాబు నాయుడు సైతం ప్రశంసల వెలువ!



**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 26**

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన మాక్ అసెంబ్లీ కార్యక్రమంలో గిద్దలూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు విద్యార్థిని రమ్య అద్భుత ప్రతిభను కనబర్చి పలువురి ప్రశంశలు అందుకుంది. ఎన్నికైన ప్రతినిధుల తరహాలో విద్యార్థులు దేశపాలనా వ్యవస్థను అర్థం చేసుకోవడం, తమ అభిప్రాయాలను వ్యక్తపరచడం కోసమే ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహించింది. ఈ సందర్భంలో హోమ్ మంత్రిత్వశాఖ పాత్రలో రమ్య పాల్గొని, సభలో అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను స్పష్టంగా, ధైర్యంగా వివరించింది. విద్యార్థి రమ్య ఇచ్చిన సమాధానాలు, ఆమె మాట్లాడిన తీరు అందరిని ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రతిభను చూసి సిఎం చంద్రబాబు నాయుడు సైతం ప్రశంసలు కురిపించారు విద్యార్థులు దేశ పరిపాలనపై ఆసక్తి చూపడం సంతోషకరమని, భవిష్యత్తులో ఇటువంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు.

# పొదిలిలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**పొదిలి, పెన్ పవర్, నవంబర్ 26**

పొదిలిలో బుధవారం నాడు ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా వివిధ కార్యాలయాల్లో, విద్యాసంస్థల్లో వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కేఎల్ నారాయణరెడ్డి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ బి ఆర్ అంబేద్కర్ భారతదేశానికి చేసిన సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ మారుతి రావు, కార్యాలయ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయించాలి





**అర్ధవీడు , పెన్ పవర్, నవంబర్ 26**

30 సంవత్సరముల సర్వీస్ కలిగి 55 సంవత్సరం దాటిన వారిని ఈరోజు టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ రాయమని చెప్పడం అన్యాయమని ఈసారి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు మినహాయింపు చేయాలని ఎస్టియు జిల్లా అధ్యక్షులు కే ఎర్రయ్య ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం అర్ధవీడు మండలం రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలంలోని సి నాగులవరం, కాకర్ల , మాగుటూరు, బసిరెడ్డిపల్లి, పోతురాజుటూరు, యాచవరం, రంగాపురం, గన్నేపల్లి, బొమ్మి లింగం, వెలగల పాయ గ్రామాలలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో సభ్యత్వ నమోదును చేపట్టడం జరిగింది. ఉపాధ్యాయ సమస్యలను సేకరించారు. కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉన్నది మీ స్థానంలో విద్యాబోధన ముగిసే వరకు విద్యా వాలంటీర్లతోనైనా విద్యార్థుల చదువుకుంటూ పడకుండా చేయాలని నాడు నేడు కింద ఆగిపోయిన భవనాల పూర్తి కొరకు నిధులు మంజూరు చేయాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు డి సిద్ధిక్, జిల్లా కార్యదర్శి డి నబిఖాన్ , జిల్లా కౌన్సిలర్ షేక్ ఖాసీంవలి, మండల శాఖ అధ్యక్షులు అంబటి వెంకట రావు, ప్రధాన కార్యదర్శి మునిగేటి మహేష్, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# భోగనంపాడులో ఉచిత పశువైద్య శిబిరం

**పొన్నలూరు పెన్ పవర్ నవంబర్ 26**

రాష్ట్రీయ గోకుల్ మిషన్ రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ ఒంగోలు వారి ఆధ్వర్యంలో మండలంలోని భోగనంపాడు గ్రామపంచాయతీ నందు పశువుల ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఈఓ ,డి ఎల్ డి ఏ డా. బి. మురళీకృష్ణ మాట్లాడుతూ పశువులలో ఎద లక్షణాలను గుర్తించి సకాలంలో ఎదసూదులు చేసినట్లయితే పశువులలో చూడు నిలిచే అవకాశం ఎక్కువగా ఉంటుందని అదేవిధంగా పశువులకు తలెత్తే గర్భకోశ వ్యాధుల పట్ల రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం పశు పోషకులకు ఉచితంగా మినరల్ మిక్సర్ ప్యాకెట్లు పంపిణీ చేసి రోజుకి 30 గ్రాముల చొప్పున పశువులకు తినిపించినట్లయితే పశువులలో తిరిగి పొర్లడం సమస్యను మూగ ఎదని నివారించి సకాలంలో ఎదకు వచ్చేలాగ చేసి చూడి కట్టే లాగా చేయవచ్చని తెలిపారు. కూటమి ప్రభుత్వం పాడి రైతులకు చేయూతనిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి, గ్రామంలో పాల ఉత్పత్తి పెరగడానికి అనుగుణంగా కేవలం 150 రూపాయలకే పడ్డదూడ పుట్టే విధంగా లింగ నిర్ధారిత వీర్యం





అందుబాటులోకి తీసుకు వచ్చిందని తెలిపారు. పశు వైద్యాధికారి డా. జె.శివరామకృష్ణ మాట్లాడుతూ పశువులకు మినీ గోకులం, 100% సబ్సిడీ పై పశుగ్రాసాల పెంపకం, 50% సబ్సిడీపై దాన, 75% సబ్సిడీతో పశుగ్రాస విత్తనాల పంపిణీ, 7% వడ్డీతో కిసాన్ క్రెడిట్ కార్డు రుణాలు అందుబాటులో ఉన్నాయని ఈ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ శిబిరంలో 20 గేదెలకు చూడు పరీక్షలు, 25 గేదెలకు గర్భ కోశ వ్యాధులకు చికిత్స, 10 పశువులకు సాధారణ పరీక్షలు నిర్వహించి చికిత్స చేయడం అలాగే 22 దూడలకు ఏలిక పాముల మందు తాపించడం జరిగింది. 1690 గొర్రెలకు మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందు లివర్ టానిక్ పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో చౌటపాలెం డా. పి. కోటేశ్వరరావు, పంచాయతీ సెక్రటరీ సుబ్రహ్మణ్యం, గ్రామ నాయకులు డబ్బుగొట్టు వెంకటేశ్వర్లు పొన్నగంటి సుబ్బారావు, శ్రీనివాసులు బాలసత్యం, బ్రహ్మారెడ్డి పశుసంవర్ధక సహాయకులు నూర్జహాన్, సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా మాజీ శాసనసభ్యులు కదిరి నూతన కార్యాలయానికి శంకుస్థాపన



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, నవంబర్ 26**

కనిగిరి మాజీ శాసనసభ్యులు కదిరి బాబురావు కనిగిరి పట్టణంలోని పామూరు రోడ్డులో గల హెరిటేజ్ పాల డైరీ ఎదురుగా బుధవారం తన నూతన కార్యాలయానికి శంకుస్థాపన చేశారు. ఈశంకుస్థాపన కార్యక్రమంలో కనిగిరి వైసీపీ ఇంచార్జ్ దద్దాల నారాయణ, పిడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ వైయం ప్రసాద్ రెడ్డి, మునిసిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్ రెడ్డి, మాణిక్యరావు, హెచ్‌ఎం పాడు ఎంపీపీ గాయం సావిత్రి, కనిగిరి, హెచ్ ఎం పాడు, సియస్ పురం మండల పార్టీ అధ్యక్షులు మడతల కస్తూరి రెడ్డి, ఎక్కంటి శ్రీనివాసులు రెడ్డి, పాలగుళ్ల మల్లికార్జున రెడ్డి, జడ్పీటీసీ ఒకేరెడ్డి , జయరామిరెడ్డి దంపతులు, మాజీ యంపిపి భువనగిరి వెంకటయ్య, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు గూడూరి అబ్రహం లింకన్, చింతం శ్రీను, డాక్టర్ పెరుగు మురళి కృష్ణ, డాక్టర్ కృష్ణా రెడ్డి, డాక్టర్ నాయబ్ రసూల్, కౌన్సిలర్లు తమ్మినేని సుజాత, దేవకీ సత్యవతి, దేవకీ రాజీవ్, దేవరాజు, ఖాసీం సాహెబ్, పులి శ్రీను, దాసరి మురళి, పసుపులేటి అరుణోదర్, మాజీ ఎంపీటీసీ షేక్ జిలాని, కోఆప్షన్ సభ్యులు రహీమ్ బాషా, కోవిలంపాడు సర్పంచ్ షేక్ బుజ్జి, అరివేముల సర్పంచ్ ప్రకాశ్ రెడ్డి, వైసీపీ నాయకులు కల్లూరి రామిరెడ్డి, గట్ల విజయ భాస్కర్ రెడ్డి, సూరసాని మోహన్ రెడ్డి, మూలే మాలకొండారెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి,మూలే గోపాల్ రెడ్డి , ఎంపీటీసీ మితికాల గురువయ్య, మన్నెపల్లి పెద్దన్న, కావేటి నారాయణ స్వామి, యస్సీ సెల్ నాయకులు కటికల వెంకట రత్నం , అంజుమన్ కమిటీ మాజీ అధ్యక్షులు లతీఫ్, మాజీ కౌన్సిలర్స్ షేక్ ఫయాజ్, షేక్ రహీమ్, రషీద్, బొట్టు శ్రీను, ఖాదర్ బాషా, పలుకూరి భాస్కర్, మందాడి కృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి మునగల వెంకట నారాయణ రెడ్డి , బసివి శేఖర్ , సూరసాని లక్ష్మి నరసారెడ్డి ,మల్లిఖార్జున, బి పెద్దన్న, వేశపోగు గురుప్రసాద్, ఎస్ఎస్ వాసు, ఖాజా, బండారు వెంకటేశ్వర్లు, తోట నారాయణ, మూరం కాశిరెడ్డి, షేక్ అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్ పేరుతో కార్మిక వర్గంపై దాడి -సిఐటియు





**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 26**


కేంద్ర ప్రభుత్వం కార్మికులను కార్పొరేట్ సంస్థలకు బానిసలుగా మార్చే విధంగా నవంబర్ 21వ తేదీన నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేస్తూ కేంద్రం నోటిఫికేషన్ విడుదల చేయడాన్ని సిఐటియు వ్యతిరేకిస్తుందని సిఐటియు జిల్లా కార్యదర్శి టి ఆవులయ్య పేర్కొన్నారు. బుధవారం దేశవ్యాప్తంగా నాలుగు లేబర్ కోడ్ లను అమలును వ్యతిరేకిస్తూ గిద్దలూరు ఎమ్మార్వో కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. యాజమానుకులకు పూర్తి అనుకూలంగా లేబర్ కోడ్ రూపొందించి అమలు చేయాలని రాష్ట్రాలను ఒత్తిడి చేస్తూ కేంద్రం నోటిఫికేషన్ తెచ్చిందని దీన్ని పూర్తిగా వ్యతిరేకించాలని తెలిపారు. ఈ కోడ్ లను కార్మిక వర్గానికి తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని,. లేబర్ కోడ్ అంటే శృతి గుర్తించుకో అని అర్థం అన్నారు. వీటిలో కనీస వేతనం నిర్వచనాన్ని అస్పష్టంగా పేర్కొన్నారని, కార్మిక యూనియన్లకు సమ్మె చేసే హక్కును వేతనాల కోసం యజమాన్యంతో చర్చించే హక్కును లేకుండా చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. కార్మిక శాఖను పనికిరాని సంస్థగా మార్చేశారని, ఈ నాలుగు కార్మిక లేబర్ కోడ్ అమలు అయితే కార్మికులకు ఎలాంటి హక్కులు ఉండవని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ బి నర్సింలు, సిఐటియు నాయకులు డి రుతమ్మ పి సాయి లక్ష్మి, ఏమున్నా, లక్ష్మీదేవి, మేరీ, మురళి, జి విశ్రాం తమ్మ, జే ఆబెల్ డి జి ఆనంద్ రావు తామస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది

## నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు

**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ నవంబర్ 26**

రాష్ట్రంలో పంటలు పండించి అన్నం పెట్టే రైతన్నలు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని, కూటమి ప్రభుత్వం రైతన్నల కోసం ఎన్నో సంక్షేమపథకాలు అమలు చేస్తుందని నియోజకవర్గటీడీపీ ఇంచార్జి గూడూరి ఏరిక్షన్ బాబు అన్నారు. బుధవారం మండలంలోని గంజివారిపల్లిలో గ్రామంలో రైతన్న మీ కోసం వారోత్సవాలలో అయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ భూమి తల్లిని నమ్ముకున్న రైతన్నలు ఆరుగాలం కష్టపడి పంటలు పండిస్తే గత ప్రభుత్వంలో సరి అయిన గిట్టుబాటు దరఇవ్వ లేదని, మద్దతు ధర ప్రకటించలేదని లేదని, సబ్సిడీ పథకాలు లేక రైతులు అల్లాడారని అన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రైతన్నలకోసం ఎన్నో పథకాలు తెచ్చాడాని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు అండగా వుంటుందని, రైతులు దిగాలు చెందకూడదని, వ్యవసాయం పనులు ఉపందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలొ మార్కెట్ కమిటీ చైర్మన్



చేకూరి సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకట రమణ, తహసీల్దార్ మంజునాధరెడ్డి, మండల వ్యవసాయఅధికారి కే, నీరజ, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.



# స్పోర్ట్స్ పాఠశాలలొ విద్యార్థులకు ప్రవేశిక ఆహ్వానం

## ప్రిన్సిపాల్ డాక్టర్ బుడితి పెద్దిరాజు

**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ నవంబర్ 26**

ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలప్రకాశం జిల్లాలో ఏర్పాటు అయిన స్పోర్ట్స్ పాఠశాలలో ఆసక్తి కలిగిన విద్యార్థుల ప్రవేశికఅడ్మిషన్లు జరుగుతున్నయని ప్రిన్సిపాల్ డాక్టర్ బుడితి పెద్దిరాజు తెలిపారు.గురుకుల సెక్రటరీ ఆదేశాల మేరకు ఈ నెల 27వ తేదీన గురువారం గిరిజన సంక్షేమపాఠశాలలో స్పోర్ట్స్ కోట కింద అడ్మిషన్స్ జరుగుతాయని తెలిపారు. 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు ప్రవేశాలు వుంటాయని, ప్రకాశం, నెల్లూరు, గుంటూరు, కర్నూలు జిల్లాలలోని గిరిజన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యర్రగొండపాలెం స్పోర్ట్స్ పాఠశాల లొ ఆరవ తరగతి వారికీ 30సీట్లు, ఎనిమిది తరగతి వారికీ 14సీట్లు, తొమ్మిదవ తరగతి వారికి 7సీట్లుఖాళీగా ఉన్నాయని తెలిపారు.

# స్వామిత్వా ఫేస్- పై కొమరోలులో ప్రత్యేక గ్రామసభ



**పుల్లల చెరువు పెన్ పవర్ నవంబర్ 26**

పుల్లల చెరువు మండలంలోని కొమరోలు పంచాయతీలో 'స్వామిత్వా ఫేస్' పై ప్రత్యేక గ్రామసభ బుధవారం నిర్వహించారు. ఎంపీడీవో పర్యవేక్షణలో జరిగిన ఈ గ్రామసభలో జిల్లా నుంచి అందిన 819 పీపీఎంఎస్ వివరాలకు జీటీ వెక్టారిసేషన్ పూర్తి అయిన తరువాత క్విజిఐఎస్ సాఫ్ట్‌వేర్‌లో 1480 పీపీఎంఎంలు జనరేట్ అయినట్టు అధికారులు వెల్లడించారు. కోఆర్డినేటర్ ఈ వివరాలను గ్రామస్తుల ముందుంచి ఒక్కో ఆస్తికి సంబంధించిన మ్యాపింగ్‌ను స్పష్టంగా వినిపించారు.గ్రామసభలో ఎనిక్యూర్-1 దశలో తీర్మానం చేయగా, సర్పంచ్ శ్రీమతి వి.మార్థమ్మ అధ్యక్షతన జరిగిన ఎనిక్యూర్-2 దశలో మొత్తం 410 మంది ఆస్తి యజమానుల అంగీకారాలను నమోదు చేశారు. తదుపరి ఎనిక్యూర్-3 దశలో గ్రామస్తుల నుంచి గ్రీవెన్సులు స్వీకరించారు.గ్రామసభలో సర్పంచ్ మార్తమ్మ, ఇంజనీరింగ్ అసిస్టెంట్, విలేజ్ సర్వేయర్, డిజిటల్ అసిస్టెంట్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గిద్దలూరు పోలింగ్ బూతులకు పరిశీలకులుగా టిడిపి మైనారిటీ నేత షేక్ రసూల్



**పొదిలి, పెన్ పవర్, నవంబర్ 26**

గిద్దలూరు పోలింగ్ బూతులకు జిల్లా తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్ నియమితులయ్యారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు పార్టీని బలోపేతం చేయాలనే లక్ష్యంతో మెజారిటీ తక్కువ వచ్చిన బూతులకు పార్టీ ముఖ్య నాయకులను నియమించడం జరిగింది. అందులో భాగంగా తెలుగుదేశం పార్టీ జిల్లా ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షులు రసూల్ మహమ్మద్ గిద్దలూరు మండలంలోని ఐదు బూతులకు పరిశీలకులుగా నియమించారు. ఈ సందర్భంగా బుధవారం నాడు గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సోదరులు కృష్ణ కిషోర్ ను రసూల్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అలాగే పార్టీ బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి కొద్దిసేపు మాట్లాడుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం నాయకులకు కూడా పాల్గొన్నారు.

# కెజిబివిలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 26**


మండల కేంద్రంలోని సి ఎస్ పురం కెజిబివి విద్యాలయంలో ప్రిన్సిపాల్ షేక్ రేష్మ ఆధ్వర్యంలో బుధవారం భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ప్రిన్సిపల్ షేక్ రేష్మ విద్యార్థినిలకు జాతీయ రాజ్యాంగం గురించి చదివి వినిపించారు ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ షేక్ రేష్మ మరియు పలువురు ఉపాధ్యాయినీలు మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సారథ్యంలో కమిటీ ఏర్పడి భారత రాజ్యాంగాన్ని రచించి 1949 నవంబర్ 26న అమలులోకి వచ్చిందన్నారు ఎన్నో దేశాల రాజ్యాంగంలోని విశిష్ట లక్షణాల చేకూర్పుతో భారత రాజ్యాంగం ఒక గొప్ప రాజ్యాంగంగా రూపొందిందని భారత రాజ్యాంగ పరిషత్ సభ్యులు తమకు తాముగా రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజు ఈ నవంబర్ 26వ తేదీన భారత రాజ్యాంగ దినోత్సవం గా జరుపుకుంటామని భారత రాజ్యాంగ విశిష్టత గురించి విద్యార్థినిలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో కెజిబివి ఉపాధ్యాయినీలు, సిబ్బంది, విద్యార్థినీలు పాల్గొన్నారు.



# మాట నిలపెట్టుకున్న మనసున్న మారాజు చంద్రన్న

## నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు





**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ నవంబర్ 26**

వెనుకబడిన పశ్చిమ ప్రాంత అభివృద్ధికోసం మార్కాపురం జిల్లా చేస్తానని ఎన్నికల ముందు హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక మార్కాపురం ను జిల్లాగా ప్రకటించిన మనసున్న మారాజు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని నియోజకవర్గటీడీపీ ఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు అన్నారు.మార్కాపురంను నూతన జిల్లాగా ప్రకటించి ఆమోదం తెలిపిన సందర్బంగా పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి పాలాభిషేకం చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్బంగా గూడూరి ఎరీక్షన్ బాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం లొ మార్కాపురం జిల్లా ఏర్పాటు చేయాలని కోరుతూ ఎన్నో ఉద్యమాలు, నిరవదిక దీక్షలు, చేశామని, పశ్చిమ ప్రాంత ప్రజల ఆకాంక్షను జగన్మోహనరెడ్డి పట్టించుకోలేదనిఅన్నారు. ప్రతిపక్షంలో ఉన్న నారా చంద్రబాబు నాయుడు టీడీపీ అధికారంలోకి వస్తే మార్కాపురం జిల్లా చేసి వెనుకబడిన ఈ ప్రాంత అభివృద్ధికి పాటు పడతానని హామీ ఇచ్చారని, ఇచ్చినమాట నిలపెట్టుకున్నారని ముఖ్యమంత్రి రుణం తీర్చుకోలేనిదని అన్నారు. ప్రజల దశబ్దాల మార్కాపురం జిల్లా ఏర్పాటు కల నెరవేరిందని, వెనుకబడిన జిల్లా అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టితో నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తాయని అన్నారు. రెండవ హామీ పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు ను 1996లొ ప్రారంభించింది నారా చంద్రబాబు నాయుడు అని ఆయనే వచ్చే ఏడాదిలోపు పూర్తి చేస్తారని అన్నారు. వెలిగొండ పూర్తి అయితే రైతులకు సాగునీరు ప్రజలకు త్రాగు నీరు అంది కరువు కోరలనుండి పశ్చిమ ప్రాంతం బయట పడుతుందని అన్నారు.కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తుందని, వైసీపీ ప్రభుత్వంలో అన్ని రంగాలు దివాళా తీసాయని రాష్ట్ర అభివృద్ధి ఇరవై సంవత్సరాలు వెనక్కు పోయిందని అన్నారు. మార్కాపురం జిల్లాగా ప్రకటించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలొ మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి, పొట్ల గోవిందు, మేకల వల రాజు యాదవ్, షేక్ మాబు,తోట మహేష్ నాయుడు, కొత్తమాసు సుబ్రహ్మణ్యం, పట్టణ అధ్యక్షులు పెరుమాళ్ళ మల్లికార్జున, గోళ్ళ సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



**పుల్లలచెరువు పెన్ పవర్ నవంబర్ 26**

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం పుల్లలచెరువు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యంగా పీటికకు ప్రతీకగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని డిఎల్ డిఓ లక్ష్మనాయక్ ఆవిష్కరించి అనంతరం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు.రాజ్యాంగ ప్రాముఖ్యతను గ్రామీణస్థాయిలో ప్రజలకు చేరవేయడమే లక్ష్యమన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకల్పనలో ఆయన చేసిన అద్భుత సేవలను స్మరించుకున్నారు. రాజ్యాంగం ప్రజలకు అందించిన హక్కులు, బాధ్యతలు, సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం వంటి అంశాలను ప్రజలు మరింత అవగాహన చేసుకోవాలన్నారు.భారత రాజ్యాంగ ప్రవేశికను చదివిస్తూ, అధికారుల ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడు తన పాత్రను నిజాయితీగా నిర్వర్తించాలని, రాజ్యాంగ విలువలను గౌరవించాలని అధికారులు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఎంపీడీవో సంజీవరావు, ఎంఇఓ ఇందిరా ప్రసాద్, ఏపీఓ మోషే, ఎవో మరియదాసు, ఎంజిఎన్ఆర్ఇజీఎస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎఫ్ఎల్ఎన్ బేస్ లైన్ సర్వేను పూర్తి చేయాలి

**మండల విద్యాశాఖాధికారి రాజాల కొండారెడ్డి**






**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 26**

ప్రాథమిక స్థాయిలో విద్యార్థులలోని అభ్యసనా సామర్థ్యాలను అంచనా వేయడానికి జరుగుతున్న ఎఫ్ఎల్ఎన్ బేస్ లైన్ సర్వేను పకడ్బందీగా అమలు చేయాలని మండల విద్యాశాఖాధికారి రాజాల కొండారెడ్డి సూచించారు బుధవారం ఆయన సి.ఎస్.పురం, కోవిలంపాడు, వడ్డెపాలెం ప్రాథమిక పాఠశాలలను సందర్శించి ఎఫ్ఎల్ఎన్ సర్వే జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే ద్వారా విద్యార్థులలోని అభ్యసన లోపాలను గుర్తించి 100 రోజుల ప్రత్యేక ప్రణాళికతో వారి అభ్యసన స్థాయిలను మెరుగు పరచడమే లక్ష్యమని తెలిపారు. విద్యార్థులలో గ్యారంటీ ఎఫ్ఎల్ఎన్ సామర్థ్యాలు విద్యార్థులలో వచ్చేలా చూస్తామన్నారు అనంతరం రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని సి.ఎస్.పురం ఉన్నత పాఠశాలలో మాక్ పోలింగ్, మాక్ అసెంబ్లీ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి బ్రహ్మారెడ్డి, సిఆర్పి సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం నేటికి సజీవ పత్రం...

## జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి.స్వరూపరెడ్డి.

**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 26**

మారుతున్న సమాజము,ప్రజల అవసరాలకు అనుగుణంగా సవరణలకు పూర్తి అనుగుణంగా ఉండటం వల్లే భారత రాజ్యాంగము సజీవ పత్రంగా ప్రపంచ రాజ్యాంగ మేధావుల మన్ననలను అందుకుంటుందని జె వి వి రాష్ట్ర నాయకులు పి.స్వరూపరెడ్డి అన్నారు. 75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్థానిక సాయి ఓకేషనల్ - రాజు ప్యారమెడికల్ జూనియర్ కాలేజ్ లో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. తన ప్రసంగం కొనసాగిస్తూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆలోచనలను గుర్తు చేస్తూ రాజ్యాంగము యొక్క ప్రాముఖ్యతను వ్యాప్తి చేయటమే రాజ్యాంగ దినోత్సవము యొక్క ఉదేశ్యంఅని .రాజ్యాంగ రచనలో డాక్టరు బి.ఆర్. అంబేడ్కర్ దార్శనీయకత నేటికి సజీవంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించినజె వివి నాయకులు,కాలేజ్ ప్రిన్సిపాల్ కొండేటి రాజా , జె వి వి గౌరవ అధ్యక్షుడు ,రిటైర్డ్ హెడ్మాస్టర్ డి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాజ్యాంగము యొక్క విశిష్టతను ,రాజ్యాంగ నిర్మాణం కోసం ఎన్నో వ్యయప్రయసలకు ఓర్చి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు కష్టపడి బాబా సాహెబ్ అంబేద్కర్ సారధ్యం లో కమిటీ పూర్తి స్థాయి రాజ్యాంగాన్ని రూపొందించారని విద్యార్థులకు వివరించారు. తొలుత బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు .రాజ్యాంగ పీఠికను చదివి ప్రతిజ్ఞ చేశారు .రాజ్యాంగ దినోత్సవ ప త్రాలను విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఎ.కృష్ణవేణి, షేక్ మహబూబ్ బీ, షేక్ కలీల, టి రాకేష్ , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# నేడు కొమరోలు మండలంలోని 13 గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేత

**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 26**




కొమరోలు మండలంలోని 13 గ్రామాలకు ఈనెల 27వ తేదీ గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లుగా కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ ఎం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో ఆర్ డి ఎస్ ఎస్ పథకం ద్వారా కొత్త లైన్ల ఏర్పాటు కార్యక్రమాలు వేగవంతంగా సాగుతున్నాయని ఆయన తెలిపారు. అందులో భాగంగా ఈనెల 27వ తేదీ గురువారం మండలంలోని పలు గ్రామాలలో కొత్త లైన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు. అందులో భాగంగా కొమరోలు మండలంలోని రెడ్డిచర్ల విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలోని రెడ్డి చర్ల ,మూలపల్లి, మల్లారెడ్డిపల్లి, మిట్టమీదిపల్లి ,బ్రాహ్మణపల్లి, పామూరుపల్లి ,గోనేపల్లి, మదవపల్లి గ్రామాలకు గురువారం ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయను న్నట్లుగా ఆయన తెలిపారు. అల్లినగరం సబ్స్టేషన్ పరిధిలోని అల్లినగరం, తిమ్మారెడ్డి పల్లె ,ఎర్రగుంట్ల ,వట్టివేపమానుపల్లె గ్రామాలలో కూడా కొత్త లైన్లు ఏర్పాటు కార్యక్రమం చేపట్టినందువల్ల గురువారం ఆ గ్రామాలకు కూడా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయవలసి వస్తున్నదని ఆయన తెలిపారు. ఇక రెడ్డి చర్ల విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలోని ఎర్ర పల్లి గ్రామానికి కూడా ఈనెల 27వ తేదీ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తామని, కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.

# రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మారాలి!!

**విత్తన శుద్ధి తప్పనిసరి**

**అప్పుడే ఆరోగ్య కరమైన పంట**

**మండల వ్యవసాయాధికారి విజయభాస్కర్ రెడ్డి**



**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 26**

గిద్దలూరు మండలం లొని అన్ని రైతు సేవా కేంద్రాల పరిధిలో "రైతన్న మీకోసం " కార్యక్రమం బుధవారం నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి సంజీవరావు పేట, ఓబులాపురం గ్రామంలో పాల్గొని ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మారాలని తద్వారా ఆరోగ్యకరమైన పంట పండించవచ్చని, తప్పనిసరిగా విత్తనాలు వేసేముందు విత్తన శుద్ధి చేసుకోవాలని, రసాయనిక ఎరువులు బదులు జీవన ఎరువులు, నానో ఎరువులు వాడాలని, రైతులకు సూచించారు. ఇప్పటి వరకు 4559 మంది రైతులకి ఇంటింటికి వెళ్లి రిజిస్ట్రేషన్ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమం లొ తహసీల్దార్ యం. ఆంజనేయ రెడ్డి, జడ్. పి. టి. సి సభ్యులు, బుడతా మధుసూదన్ యాదవ్,వెటర్నరీ డాక్టర్ శ్రావణ్ కుమార్, గ్రామ వ్యవసాయ, ఉద్యాన, పట్టుపరిశ్రమ సహాయకులు, పశుసంవర్ధక సహాయకులు,గ్రామ రెవెన్యూ అధికారులు, ఇంజనీరింగ్ సహాయకులు, విద్యుత్ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

# సెమీ క్రిస్మస్ వేడుకల్లో టీడీపీ నాయకులు కృష్ణ కిషోర్






**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 26**

గిద్దలూరు పట్టణం,లోని ఏ బి ఎమ్ పాలెంలోని "తెలుగుబాప్టిస్ట్" చర్చి ఆధ్వర్యంలో నిర్వహించిన " సెమీ క్రిస్మస్" వేడుకల్లో గిద్దలూరు నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి , ముఖ్య అతిథిగా పాల్గోని సెమీ క్రిస్మస్ కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, శాంతి, సహనం పాటించటం ద్వారా మాత్రమే జీసస్ ప్రేమ ను పొందగలమన్నారు. ఈ వేడుకల్లో టీడీపీ నాయకులు పాలుగుల్ల ప్రతాప్ రెడ్డి, దప్పిలి భాస్కర్ రెడ్డి, దప్పిలి భాస్కర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశా వలి, పందీటి రజినీబాబు, గుర్రం దానియేలు, దైవ సేవకులు తదితరులు పాల్గోన్నారు.

# రోడ్డు నియమ నిబంధనలను పాటించకపోతే, చర్యలు తప్పవు

**పొదిలి ఎస్. ఐ వేమన**

వాహనదారులు రోడ్డు నియమ నిబంధనలను పాటించకపోతే అటువంటి వారిపై చర్యలు తప్పవని పొదిలి మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వి. వేమన హెచ్చరించారు. బుధవారం నాడు ఆయన పొదిలి పట్టణంలోని ప్రధాన సెంటర్లలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ వేమన మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు నియమ నిబంధనలను సక్రమంగా పాటించడం ద్వారా సురక్షితంగా గమ్మే స్థానాలకు చేరుకోవాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడపడం ప్రమాదకరమని, చట్టరీత్యా నేరమని ఎస్ ఐ వేమన హెచ్చరించారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారితోపాటు తల్లిదండ్రులపై కూడా చర్యలు ఉంటాయని ఎస్ ఐ వేమన హెచ్చరించారు. మైనర్ లు అయిన తమ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని ఎస్ ఐ వేమన సూచించారు. వాహనాల తనిఖీల కార్యక్రమంలో ఎస్ ఐ వేమనతోపాటు అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రైతుల సంక్షేమం కూటమి ప్రభుత్వ లక్ష్యం ... బొబ్బూరి రమేష్



**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 26**

రైతుల సంక్షేమమే ఎన్డిఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్ అన్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో బుధవారం మండలంలోని వి బైలు పంచాయతీలో మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్ ఆధ్వర్యంలో రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు గ్రామంలోని రైతులను కలిశారు రైతులకోసం కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల వివరాలు తెలిపే కరపత్రాలను పంపిణీ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసిన రైతులకు మంజూరు చేసిన పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకం, వ్యవసాయంలో పంచ సూత్రాలు వాటి ఆవశ్యకతను వివరించారు ప్రభుత్వము అందజేస్తున్న సంక్షేమ ఫలాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తుందని అన్నారు రైతుల సంక్షేమం, రైతుల అభివృద్ధి కోసం ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం కోట్లాదిరూపాయలు వెచ్చించి ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తుందన్నారు. రైతులకు అవసరమైన యూరియా తదితర ఎరువులను వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు పంపిణీ చేస్తున్నారని అన్నారు రైతులు లాభసాటిగా వ్యవసాయం సాగించాలన్న సంకల్పంతో ముఖ్య మంత్రి చంద్రబాబు పంచసూత్రాలను ప్రకటించారని, రైతులు, ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు యన్ సి మాలకొండయ్య, సింగిల్ విండో అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జి కోనంగి వెంకట కొండయ్య, మండల తెలుగు యువత అధ్యక్షులు కామనబోయిన వెంకటస్వామి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు కూటగుళ్ల మహబూబ్ బాషా, సి ఎస్ పురం పట్టణ అధ్యక్షులు బత్తుల వెంకటాద్రి, మాజీ మండల టిడిపి అధ్యక్షుడు పాలకొల్లు వెంకట రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు జమకాల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ సారె వెంకటసుబ్బయ్య, మండల ఐటీడీపీ అధ్యక్షులు చింతం నాగభూషణం, కోటగిరి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# పొదిలి సన్ షైన్ పాఠశాలలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు






**పొదిలి, పెన్ పవర్, నవంబర్ 26**

పొదిలి పట్టణంలోని సన్ షైన్ హై స్కూల్ లో బుధవారం నాడు ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ బాదం పద్మజ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేద్కర్ భారతదేశానికి చేసిన సేవలను వివరించారు. పాఠశాల కరస్పాండెంట్ వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం యొక్క గొప్పతనం గురించి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు రాజు విద్యార్థుల చేత రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్ చార్జి కాశిరెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏకునాంపురం గ్రామంలో ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరంనకు విశేష స్పందన





**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 26**

సి.ఎస్. పురం మండలంలోని ఏకునాంపురం గ్రామంలో అరివేముల ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో బుధవారం ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అరివేముల ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ పుండరీకాక్షరావు గ్రామ ప్రజలకు ఉచిత ఆయుర్వేద వైద్య సేవలు అందించారు.గ్రామానికి చెందిన సుమారు 75 మంది ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, దీర్ఘకాలిక సమస్యలైన మోకాళ్ల నొప్పులు, నడుము నొప్పి, షుగర్, కిడ్నీ రాళ్లు, బిపి, స్త్రీ సంబంధిత వ్యాధులు, కంటి సమస్యలు, తలనొప్పి, జలుబు, దగ్గు వంటి మొదలగు వాటికి ఉచిత మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యశాల సిబ్బంది మంజార్ అహ్మద్, దావుద్ ఖాజా పాల్గొని సేవలు అందించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి వైద్యశిబిరాలు ఎంతో ఉపయోగకరమని గ్రామస్థులు అభినందించారు.

# చలికి ఇటుగా..కామన్ కెస్ట్రల్

**కంభం, పెన్ పవర్ నవంబర్ 26**

మండలంలోని తురిమెళ్ల పొలాల్లో కామన్ కెస్ట్రల్ (తొండల మూచి డేగ) కనిపించింది. ఇది హిమాలయాలు, పాకిస్థాన్, పశ్చిమ కనుమల ప్రాంతంలో అధికంగా ఉంటుంది. చలి వాతావరణాన్ని తట్టుకోలేక దక్షిణ భారతదేశం వైపు వస్తుంది. ఇది గాలిలో శరీరాన్ని స్థిరంగా ఉంచి రెక్కలు ఆడిస్తూ ఆహార అన్వేషణ చేస్తుందని బర్డ్ వాచర్ బెల్లంకొండ భాను తెలిపారు. గడ్డి భూముల ప్రాంతంలో ఆహార అన్వేషణకు వస్తుందని, ఇది ఎక్కువగా ఎలుకలు, తొండలు, మిడతలు వంటి కీటకాలను తింటుందని చెప్పారు.



# అల్లినగరం హైస్కూల్లో ఘనంగా 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**భారత రాజ్యాంగంపై విద్యార్థులకు అవగాహన కల్పించిన హెచ్ఎం పద్మజ.**

**జాతీయ రాజ్యాంగ పీఠికను చదివి వినిపించిన ఉపాధ్యాయులు - మాక్ అసెంబ్లీ ప్రసారాలను తిలకించిన విద్యార్థులు**

**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 26**

కొమరోలు మండలం అల్లినగరంలో గల మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూలు లో బుధవారం భారత 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మామిడి పద్మజ అధ్యక్షత వహించగా ,కొమరోలు ఎంఈఓ వెంకటేశ్వర్లు, గ్రామ సచివాలయం కార్యదర్శి దస్తగిరి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఉపాధ్యాయులు భారత జాతీయ రాజ్యాంగ పీఠికను విద్యార్థులకు చదివి వినిపించి వారితో పలికింపజేశారు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు .ఆ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మామిడి పద్మజ మాట్లాడుతూ , భారతదేశానికి స్వాతంత్రం లభించిన తరువాత దేశాన్ని పరిపాలించేందుకు ఒక రాజ్యాంగం అవసరమైందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లాంటి అనేకమంది మేధావులు కమిటీగా ఏర్పడి భారత రాజ్యాంగాన్ని రచించారని, దీనితో 1949 నవంబర్ 26వ తేదీ నుంచి భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందన్నారు. భారత రాజ్యాంగం విశిష్ట లక్షణాలు కలిగిన రాజ్యాంగమని, లిఖిత, సుస్థిరమైన రాజ్యాంగమని, ధృడ అద్రుడ రాజ్యాంగ సవరణ పద్ధతి కలిగిన రాజ్యాంగమని, ఏక కేంద్ర సమాఖ్య లక్షణాలు గల రాజ్యాంగం అని అన్నారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్య సలహా ప్రభుత్వం ఏర్పాటు, కేంద్ర రాష్ట్రాల మధ్య అధికార విభజన ,సర్వోన్నత న్యాయవ్యవస్థ ,సార్వజనీన వయోజన ఓటు హక్కు ,ఏక పౌరసత్వం, ప్రాథమిక హక్కులు, నిర్దేశిక నియమాలు ,ప్రాథమిక విధులు ,త్రి భాష విధానం, మైనార్టీ సంక్షేమం తదితర విలక్షణమైన లక్షణాలు గల రాజ్యాంగం అని ఆమె పేర్కొన్నారు. అందువల్ల విద్యార్థులు భారత రాజ్యాంగంలోని ప్రాథమిక సూత్రాలను అవగాహన చేసుకుని భారత రాజ్యాంగాన్ని గౌరవించాలని సూచించారు. బుధవారం అమరావతిలో నిర్వహించిన మాక్ అసెంబ్లీ ప్రసారాలను విద్యార్థులకు టీవీల ద్వారా అందించి అసెంబ్లీ నిర్వహణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. తమ పాఠశాలలో కూడా రిపబ్లిక్ దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహించేందుకు కృషి చేస్తామని ఆమె పేర్కొన్నారు .ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు జనార్దన్ రాజు, హరి కుమార చౌదరి, పిచ్చయ్య , శివరాం, చంద్రమోహన్ ,ఆదిలక్ష్మి, కృష్ణమూర్తి ,శ్రీనివాసులు, బోధనేతర సిబ్బంది పకీరయ్య, వీరారెడ్డి, అశ్వినీ దేవి తో పాటు ఆ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.






# భారతదేశంలోని పౌరులందరికీరాజ్యాంగము ద్వారానే హక్కులు ఏర్పడ్డాయి

**ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఓంకార్**






**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 26**

స్వతంత్ర భారతదేశం యొక్క రాజ్యాంగమును ఆమోదించిన రోజును భారత రాజ్యాంగ దినోత్సవం గా నవంబర్ 26న ప్రతి సంవత్సరం జరుపుకుంటామని. ఈ సందర్భంగా గిద్దలూరు కోర్టుల ప్రాంగణంలో మండల న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సు లో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ. ఓంకార్ పేర్కొన్నారు .ఆయన ప్రసంగం కొనసాగిస్తూ భారత దేశంలోని పౌరులందరికీ రాజ్యాంగము ద్వారానే హక్కులు ఏర్పడ్డాయని, ప్రజలందరూ రాజ్యాంగము ప్రకారమే నడుచుకోవాలన్నారు. రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. విభిన్న మతాలు, వివిధ కులాలతో, భిన్నత్వంలో ఏకత్వం మన భారతదేశంలోనే సాధ్యమైందని ,ప్రజలందరికీ సమాన న్యాయం , సమాన హక్కులు ఉన్నాయని తెలియజేశారు. అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కె.భరత్ చంద్ర మాట్లాడుతూ ఈ నవంబర్ 26 నే వరకట్న వ్యతిరేక దినోత్సవం కూడా జరుపుకుంటున్నామని, 1961 వ సంవత్సరంలో వరకట్న నిషేధ చట్టం అమలులోకి వచ్చిందని కావున ప్రజలందరూ ఈ నిజాన్ని గ్రహించి అనాదిగా వస్తున్న వరకట్నము అనే దురాచారాన్ని రూపుమాపాలని, కట్నాల పేరుతో స్త్రీలను కించపరచకూడదని, ఆడవారిని గౌరవించాలని, పురుషులతో సమానంగా చూడటం మనందరి బాధ్యత అన్నారు . ఈ కార్యక్రమంలో గిద్దలూరు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పి.ఎన్.శేష శయనారెడ్డి ,ఉపాధ్యక్షులు బి. ప్రకాష్, ప్రధాన కార్యదర్శి ఏ. తిరుమల ప్రసాద్, సీనియర్ న్యాయవాదులు వి.వి. రామిరెడ్డి ,పి. రాజశేఖర్ రెడ్డి, ఫ్యానల్ న్యాయవాదులు సిహెచ్ పోలయ్య. కె. రవి ప్రకాష్ బాబు, జూనియర్ న్యాయవాదులు వి .వి.ఎన్.సుధీర్ కుమార్ , పి. బాలకృష్ణ ,కక్షిదారులు పాల్గొన్నారు. చివరిలో భారత రాజ్యాంగ ప్రవేశికను అందరిచేత ప్రమాణం చేయించారు.

# కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూల్లో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శప్రాయం.**

**అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిరస్మరణీయులు.**

**డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎంఈఓ 2 వెంకటరత్నం ,పాఠశాల హెచ్ఎం శివ నాగేశ్వరరావు.**



**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 26**

భారత రాజ్యాంగం అతిపెద్ద లిఖిత రాజ్యాంగం అని, అంతేకాక భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శప్రాయమని కొమరోలు మండల విద్యాశాఖ అధికారి 2 బొర్రా వెంకటరత్నం పేర్కొన్నారు. భారత 76వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివ నాగేశ్వరరావు అధ్యక్షత వహించగా,కొమరోలు మండల విద్యాశాఖ అధికారి 2 బొర్రా వెంకటరత్నం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు విశ్వరూప చారి భారత రాజ్యాంగ పీఠికను చదివి వినిపించగా, విద్యార్థిని విద్యార్థులు భారత రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞగా పలికారు. ఆ కార్యక్రమంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ఎం ఈ ఓ వెంకటరత్నం ,ప్రధానోపాధ్యాయులు శివనాగేశ్వరరావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎంఈఓ 2 వెంకటరత్నం మాట్లాడు తూ భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించిన తరువాత దేశాన్ని పరిపాలించేందుకు ఒక రాజ్యాంగం అవసరమని గుర్తించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నాయకత్వంలోని మేధావులు భారతదేశానికి అవసరమైన అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. 1949 నవంబర్ 26వ తేదీన భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిందన్నారు. భారత రాజ్యాంగం అతిపెద్ద లిఖిత రాజ్యాంగం అని, ప్రపంచ దేశాలకు ఆదర్శప్రాయమైన రాజ్యాంగం అని ఆయన పేర్కొన్నారు .విద్యార్థిని విద్యార్థులు భారత రాజ్యాంగంలోని విలక్షణమైన లక్షణాలను అవగాహన చేసుకుని వాటి అమలుకు కృషి చేయాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివ నాగేశ్వరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశ పరిపాలనకు ఒక దిక్సూచి లాంటిదని ,భారత రాజ్యాంగంలోని అంశాల ఆధారంగా నేడు దేశ పాలన సాగుతున్నదని అన్నారు. భారత రాజ్యాంగాన్ని అవగాహన చేసుకున్న అనేక దేశాలు వారి దేశాలలో కూడా మన దేశం లాంటి రాజ్యాంగాన్ని రచించుకొని పరిపాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు వ్యాసరచన, వకృత, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు .ఆ పోటీలలోని విజేతలకు ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఎన్ మహేందర్ రెడ్డి ,వైవిఎస్ ప్రసాద్ ల సహకారంతో బహుమతులు అందించి అభినందించారు ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయుని ,ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఘనంగా జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, నవంబర్ 26**

స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం రాజ్యాంగ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కలవ విజయలక్ష్మి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ భీం రావ్ అంబేత్కర్ ఆధ్వర్యంలో రచించబడిన రాజ్యాంగాన్ని అధికారికంగా ఆమోదించిన నవంబర్ 26న ప్రతి సంవత్సరం రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకోవటం అంబేత్కర్ 125 జయంతి సందర్భంగా 2015 నుండి నిర్వహిస్తున్నారని తెలిపారు.

1949 నవంబర్ 26న భారత రాజ్యాంగ సభ అధికారికంగా భారత రాజ్యాంగాన్ని ఆమోదించింది. రాజ్యాంగ విలువల పట్ల పౌరులలో గౌరవ భావాన్ని పెంపొందించడానికి ఈకార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సామాజిక న్యాయం, సాధికారతను గుర్తుచేసుకుంటూ రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకోవాలని, భారత రాజ్యాంగాన్ని రూపొందించడానికి మొత్తం 2సంవత్సరాల, 11 నెలల, 18 రోజులు పట్టిందని అన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు అంబేత్కర్, గాంధీ, నెహ్రూ వంటి నాయకుల వేషధారణల్లో ఆకట్టుకున్నారు. కార్య క్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**దిరిశవంచ ఉన్నత పాఠశాలలో...**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దిరిశవంచలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు షేక్ వీరనారాయణ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుత ముందుగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు షేక్ గౌసియా పర్వీన్ రాజ్యాంగ దినోత్సవం యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. రాజ్యాంగ దినోత్సవం పై నిర్వహించిన వ్యాసరచన ,క్విజ్, వక్తృత్వ డ్రాయింగ్ ,పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శంకర్, చిరంజీవి ,శ్రీరామ మురళి, గౌసియా పర్వీన్, రూత్ కిరణ్ కుమారి, జానీ ,సునీల్ మొదటి వారు పాల్గొన్నారు.

# ఓటర్లు.. అభ్యర్థులూ విద్యార్థులే

**పీసీపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో మాక్‌పోలింగ్**

**ఓటు వేసేందుకు క్యూలో ఉన్న విద్యార్థులు**



**పీసీపల్లి, పెన్ పవర్ నవంబర్ 26**

ఆ పాఠశాల పోలింగ్ కేంద్రమైంది. విద్యార్థులంతా ఓటర్లు, ఎన్నికల సిబ్బందిగా మారారు. మరికొందరు అభ్యర్థులుగా ఎన్నికల బరిలో నిలిచారు. ఓటింగ్ అనంతరం లెక్కింపులో విజయం సాధించడంతో కేరింతలతో సందడి చేశారు. పీసీపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఇందుకు వేదికైంది. బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులు మధుబాబు, ఈశ్వరమ్మల ఆధ్వర్యంలో మాక్‌పోలింగ్ నిర్వహించారు. ప్రజాస్వామ్య విలువలకు ఎన్నికలే గట్టి పునాదులు అని ప్రధానోపాధ్యాయుడు ఎస్.సుబ్బరామయ్య వివరించారు. ఎన్నికల నియమావళి, మనదేశంలో ఎన్నికల చరిత్ర, ఓటింగ్ విధానం, ఎన్నికల అనంతరం లెక్కింపు, గెలిచిన అభ్యర్థులు పాటించాల్సిన విధివిధానాలపై ప్రత్యక్షంగా వివరించారు. రాష్ట్రపతి, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులను ఎన్నుకునే విధానాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రింతాడా జిటిడబ్ల్యూహెచ్  బాలికల పాఠశాలలో ఘనంగా  రాజ్యాంగ దినోత్సవ వేడుకలు





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 26:**అల్లూరి సీతారామరాజు జిల్లా, గూడెం కొత్త వీధి మండలంలోని రింతాడ జిటిడబ్ల్యూహెచ్ బాలికల పాఠశాలలో 76వ రాజ్యాంగ దినోత్సవం మరియు సాంఘిక శాస్త్ర దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయురాలు కె. సుమిత్ర ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి అర్పించి, రాజ్యాంగం యొక్క విశిష్టతను, దాని ప్రాథమిక సూత్రాలు, హక్కులు, బాధ్యతలను విద్యార్థులకు వివరించారు. రాజ్యాంగం ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎలా మౌలికమైనదో, దేశ సమైక్యత, హక్కులు మరియు విధుల పరస్పర సమన్వయాన్ని కలిగించే ముఖ్యమైన మూలస్థంభమని గురించిన అవగాహన ఇచ్చారు. అదే విధంగా, సాంఘిక శాస్త్ర దినోత్సవం సందర్భంగా సాంఘిక శాస్త్రం బోధిస్తున్న ఉపాధ్యాయులు చల్లంగి సన్యాసిరావు,కె. సుమిత్ర, ఎస్. సరోజినీలను ఘనంగా సన్మానించారు. సాంఘిక శాస్త్రం మన సమాజంలోని వివిధ సమస్యలను అర్థం చేసుకోవడం, సమాజం వృద్ధికి బాధ్యతాయుతంగా కృషి చేయడం వంటి అంశాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సుమిత్ర, చల్లంగి సన్యాసిరావు,కె. సరోజినీ, టి. పాపయమ్మ,ఎం. నాగమణి, బి. వరలక్ష్మి,కె. గంగాభవాని, రామలక్ష్మి మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు రాజ్యాంగం, సాంఘిక శాస్త్రం యొక్క ప్రాముఖ్యతను గాఢంగా అర్థం చేసుకోవడం, పౌర విధులు, సామాజిక బాధ్యతలపై అవగాహన పెంపొందించడం జరిగింది.



# ఏ.పీ.ఆర్.బాలికల జూనియర్ కళాశాలలో ఘనంగా ఉద్యానవన విందు!

సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్న విద్యార్థినులు






**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,నవంబర్ 26:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని డేరాల గ్రామంలోని ఏ.పీ.ఆర్. గర్ల్స్ జూనియర్ కళాశాలలో ఉద్యానవన విందు (గార్డెన్ పిక్నిక్) కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ వేడుకలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, మరియు మండలంలోని ఉన్నతాధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, అతిధులకు కనువిందు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా తహసీల్దార్ హెచ్ అన్నాజీ రావు,ఎంపీడీఓ రమణ బాబు,ఎస్ఐ సురేష్,నోడల్ ప్రిన్సిపాల్ వై. పారయ్య,ప్రిన్సిపాల్ ఆర్.వరలక్ష్మి, ఏ.పీ.ఆర్. బాయ్స్ కళాశాల ప్రిన్సిపాల్ పి.కేశవరావు, జి.కే వీధి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ వి.రమణ రావు,కేజీబీవీ ప్రిన్సిపల్ నాగలక్ష్మి,వైద్యులు తదితర అధికారులు పాల్గొన్నారు. విద్యార్థుల సృజనాత్మకత మరియు క్రీడా, సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా కార్యక్రమం ఎంతో అందంగా, ఉల్లాసభరితంగా సాగింది.

# మత్స్యగెడ్డలో బోట్ల సమస్య పరిష్కారానికి కృషి చేస్తాను

- జిల్లా కలెక్టర్ దృష్టికి  సమస్యలు తీసుకువెళ్లి పరిష్కరిస్తాం.
- మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కె ధర్మారావు.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 26.** మండలంలో గల సుజనకోట పంచాయతీ కుమ్మరిపుట్టు గ్రామంలో బుధవారం మండల అభివృద్ధి అధికారి కే ధర్మారావు పర్యటించి గ్రామంలో నెలకొన్న సమస్యలు, మత్స్య గెడ్డ దాటేందుకు బోట్ల సమస్యలు పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపారు. గ్రామంలో పర్యటించిన ఎంపీడీవోకు గ్రామ మహిళలు ఘనంగా స్వాగతం పలికి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. తదనంతరం ఎంపీడీవో గ్రామ ప్రజల యొక్క జీవన స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. కుండలు తయారు చేస్తున వారి జీవన విధానంపై ఆరా తీశారు. ప్రధానంగా ముంచింగిపుట్టు మండల కేంద్రంలో రావాలంటే కుమ్మరిపుట్టు నుండి అతి కష్టం మీద ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని మత్స్య గెడ్డ దాటీ రావలసిన పరిస్థితి అని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ప్రభుత్వం మంజూరు చేసిన బోట్లు పాతబడి మరమ్మత్తులకు గురి అయినట్లుగా గుర్తించామని, ఈ విషయమై అల్లూరి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి  కొత్త బోట్లను మంజూరు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో జి సూర్య నారాయణ, జాతీయ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు వెంగడ జగన్, వెంగడ చంద్ర శేఖర్  కిల్లో అర్జున్, కిల్లో దున్ను, కిల్లో కృష్ణ, సుంక్రీ బలరాం, గొల్లూరి గురుమూర్తి, కిల్లో కితాంబరం, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# నూతన భవనానికి శంకుస్థాపన.

.కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే %డ% ప్రభుత్వ విప్,తోయక జగదీశ్వరి.



**గుమ్మలక్ష్మీపురం నవంబర్ 26 పెన్ పవర్.** సర్వ శిక్ష అభియాన్ భవనానికి శంకుస్థాపన చేసిన కురుపాం ఎమ్మెల్యే. కురుపాం మండల కేంద్రంలో శివన్నపేటలో సర్వ శిక్ష అభియాన్ నూతన భవన నిర్మాణ పనులకు బుధవారం నాడు ప్రభుత్వ విప్ %డ% కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. సంబంధింత అధికారులకు పనులు తొందరగా ప్రారంభించి భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. కూటమి ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకెళ్లాలనదే లక్ష్యం అని అభివృద్ధి సంక్షేమం జోడెడ్లుగా సమానంగా వెళ్లాలని కూటమి యొక్క లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్ పర్సన్ కద్రక కళావతి,మాజీ సమితి అధ్యక్షురాలు వెంపటాపు భారతమ్మ,మాజీ ఏఎంసీ చైర్మన్ కోలా రంజిత్ కుమార్,మాజీ ఎంపీపీ రమణమూర్తి,పిఎసిఎస్ చైర్మన్ కిషోర్,రామకృష్ణ,శ్రీను,నాగేశ్వరరావు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ శ్రీ శారదా పీఠంలో సుబ్రహ్మణ్య షష్ఠి మహోత్సవాలు

భక్తులను ఆకట్టుకున్న సాయంత్రం కల్యాణోత్సవం







**పెందుర్తి, పెన్ పవర్, నవంబర్ 26 :** విశాఖలోని శ్రీ శారదా పీఠంలో సుబ్రహ్మణ్య షష్ఠి మహోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఎంతో ఘనంగా నిర్వహించబడ్డాయి. పీఠాధిపతులు శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారి, ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామివారి ఆశీస్సులతో జరిగిన ఈ ఉత్సవాలకు భక్తులు అశేషంగా తరలి వచ్చి పాల్గొన్నారు.

**ఉదయం పాలకావిడి ఊరేగింపుతో ప్రారంభం..**

ఉదయం జరిగిన పాలకావిడి ఊరేగింపు మేధా దక్షిణామూర్తి ఆలయం నుండి ప్రారంభమై, సుబ్రహ్మణ్య స్వామి ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తూ వైభవంగా సాగింది. ఊరేగింపులో "సరవణ భవ" నినాదాలు మార్మోగి పీఠం ప్రాంగణం భక్తి తరంగాలతో నిండిపోయింది. స్వామివారికి అర్పించిన పాలకావిడి దర్శించేందుకు అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. తరువాత జరిగిన పంచామృత అభిషేకం వైదిక మంత్రోచ్చారణల నడుమ అత్యంత భక్తి భావంతో నిర్వహించారు. పంచామృతంతో చేసిన అభిషేకం భక్తులకు ప్రత్యేక ఆధ్యాత్మిక అనుభూతిని అందించింది.

**సాయంత్రం కల్యాణోత్సవం భక్తులను ఆకట్టుకుంది..**

సాయంత్రం జరిగిన శ్రీ వల్లి,  దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామివారి కల్యాణోత్సవం మహోత్సవాల శోభను మరింత పెంచింది. మంగళవాయిద్యాల నాదం, వేదపండితుల ఆశీర్వచనాలతో పీఠ ప్రాంగణం కళకళలాడింది. స్వామివారి దివ్య కళ్యాణాన్ని దర్శించేందుకు భక్తులు బారులు తీరి నిలబడ్డారు. భక్తులు సమర్పించిన హారతులు, పుష్పార్చనలు వాతావరణాన్ని మరింత పవిత్రంగా మార్చాయి.

**భక్తుల గుంపులతో పీఠం సందడి..**

ఈ మహోత్సవాలకు అన్ని వయో వర్గాల భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి దివ్యానుగ్రహం పొందారు. ప్రత్యేక దర్శనం, సేవలు, పూజల కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పీఠాన్ని సందడిగా మార్చారు.

**మహోత్సవాల ప్రత్యేకత..**

సంప్రదాయాచారాలకు ప్రాముఖ్యత, పీఠాధిపతుల ఆశీర్వచనాలతో జరిగిన వేడుకలు, వేదపండితుల మంత్రోచ్చారణలు, సంగీత నృత్య వేదికలు, ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తుల ఉత్సాహం. ఈసారి జరిగిన సుబ్రహ్మణ్య షష్ఠి మహోత్సవాలు విశాఖ శ్రీ శారదా పీఠ చరిత్రలో మరొక అద్భుతమైన ఆధ్యాత్మిక ఘట్టంగా నిలిచాయి.

# ముంచంగిపుట్టులో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

- అంబేద్కర్ ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో గెస్ట్ హౌస్ నుంచి అంబేద్కర్ పార్క్ వరకు విద్యార్థులు భారీ ర్యాలీ.
- రాజ్యాంగ విలువలు, సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలి.
- అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ సభ్యుడు, ఉపాధ్యాయుడు రొబ్బ చంద్రశేఖర్.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 26.** ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పార్కు అవరణలో అంబేద్కర్ ఆశయ సాధన కమిటి అధ్వర్యంలో భారత రాజ్యంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ దినోత్సవ ప్రాముఖ్యతను అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ సభ్యుడు రొబ్బ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. భారత రాజ్యసభలో 1949లో భారత రాజ్యాంగ కమిటీ ముసాయిదను చట్టబద్ధం చేసిందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాణంలో ఎనలేని కృషి చేశారని, భారతదేశంలో రాజ్యాంగం ఒక అద్భుతం అని ఆయన అభివర్ణించారు. గిరిజన మేధావులు ఉద్యోగ మేధావులు ప్రతి ఒక్కరూ రాజ్యాంగంపై గిరిజన ప్రాంతంలో గల గిరిజన ప్రజలకు అవగాహన కల్పించేందుకు కృషి చేయాలి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణంలో రాసేందుకు రెండు సంవత్సరాల 11నెలలు 18రోజులు పట్టిందన్నారు. భారత రాజ్యాంగని ప్రతి పౌరుడు గౌరవించి లోబడి ఉండాలన్నారు. భారత రాజ్యాంగం  కల్పించిన హక్కులు చట్టాలు ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరి చేతుల్లో ఉండాలని అప్పుడే రాజ్యాంగంపై అవగాహన పెంపొందించుకునే అవకాశం నిండుగా ఉంటుందని ఆయన అన్నారు. అనంతరం పలువురు వక్తలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణంలో చేసిన కృషిని అభివర్ణించారు. రాజ్యాంగాన్ని లోబడి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిపాలన చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిటిడబ్ల్యూ బాలురు-1, 2 పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బి. శంకర్ రావు,  ఉపాధ్యాయులు కె. ఆదినారాయణ, సిహెచ్ ధనుర్జయ్, పి.గిరీష్ బాబు, ఎస్.నారాయణ, టి.చిన్న కొండబాబు, కె.రాజారావు, కె.కళ్యాణ్, కె.గంగభవాని, పి.అప్పలనాయుడు, టి.లవకుశ, గణేష్, బి. శంకర్,కె. కృష్ణారావు, దీక్షపాతి, నాగభూషణ్, బాలకృష్ణ, పంచాయితి అభివృధి అధికారి సింహాచలంతోపాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆనందమా..ఆనందమాయే..!

### ప్రెస్ మీట్ నిర్వహించి ఆనందాన్ని వ్యక్తం చేసిన ఎమ్మెల్యే,కూటమి నాయకులు

### మార్కాపురంలో అంబరాలంటిన సంబరాలు -చంద్రన్న మార్కాపురంగా జిల్లాగా నామీకరణం చేసుకుందాం

### జీవితాంతం చంద్రబాబుకు కృతజ్ఞతగా ఉంటా

### చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ లకు ప్రజల తరపున ధన్యవాదాలు -ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి





**మార్కాపురం ఆర్.సి ఇంచార్జ్ పెన్ పవర్ నవంబర్ 26**

మార్కాపురంను కూటమి ప్రభుత్వం నూతన జిల్లాగా ప్రకటించడంతో ప్రజలు ఆనందంతో సంబరాలు చేసుకుంటున్నారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి, జనసేన నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్, నియోజవర్గం బిజెపి నాయకులు పీవీ కృష్ణారావు, జనసేన పార్టీ నాయకులు సయ్యద్ సాదిక్ ఇతర పార్టీల నాయకులు, మేధావులు ప్రెస్ మీట్ నిర్వహించి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు. కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ అప్పట్లో వైసిపి ప్రభుత్వ హయాంలో జిల్లాల పునర్విభజన జరిగినప్పుడు అన్యాయం జరిగిందన్నారు. విద్య,ఉపాధి, వైద్యం తదితర అన్ని రంగాల్లో వెనుకబడిన ఈ ప్రాంతాన్ని మార్కాపురం ప్రత్యేక జిల్లా చేయాలని 63 రోజులపాటు అన్ని పార్టీలు, మేధావులు, వాణిజ్య వర్గాలు, రైతులు అన్ని వర్గాలతో కలిసి ప్రజా ఉద్యమం చేపట్టడం జరిగిందన్నారు. కానీ అప్పటి వైసిపి పాలకులు దాన్ని విస్మరించి అడుగుడున ఉద్యమానికి అడ్డుపడ్డారని చెప్పారు. చివరకు సైకిల్ యాత్ర తలపెట్టిన కూడా విఫలం చేసి ఈ ప్రాంత ప్రజల మనోభావాలు దెబ్బతీశారని ఆవేదనను వ్యక్తం చేసారు. కానీ అదృష్టం కొద్దీ అప్పటి ప్రతిపక్ష నాయకులు నారా చంద్రబాబు నాయుడు తన పుట్టినరోజు వేడుకలు మార్కాపురం పట్టణంలో జరుపుకోవడం అప్పట్లో ఈ ప్రాంత ప్రజల కోసం రెండే హామీలు ఇచ్చారని ఒకటి మార్కాపురం ప్రత్యేక జిల్లా, వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఒకటిన్నర సంవత్సరం కాలంలోనే దాన్ని అమలు చేయడం ఈ ప్రజా ప్రభుత్వనీకె సాధ్యమని అన్నారు. ప్రత్యేక జిల్లా ప్రకటించడంతో ఈ జిల్లాకు త్వరలోనే చంద్రన్న మార్కాపురం జిల్లాగా చేసుకుంటామని అన్నారు. జిల్లా సాధన వెనుక ఎంతోమంది త్యాగాలు ఉన్నాయని వారిలో ప్రతి ఒక్కరి కి ఈ ప్రాంత ప్రజలు రుణపడి ఉంటారని అన్నారు. ఇప్పటికీ కొంతమంది దుష్టశక్తులు జిల్లాతో ఏం సాధిస్తారని అంటున్నారని అది అడగల్సింది ఇప్పుడు కాదని అడిగే వారు తమ పిల్లలను అడగాలని అన్నారు. త్వరలోనే ఈ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్ గా, పారిశ్రామిక కారిడార్ గా, వైద్య రంగానికి హబ్బుగా తయారుచేసి చూపిస్తామని ఇక్కడ ఉన్న ప్రతి ఒక్కరు దానికి సహకరించి చంద్రన్న మార్కాపురం జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, జర్నలిస్టులు, అడ్వకేట్లు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనివేటి మండప నిర్మాణానికి వితరణ



**కందుకూరు పెన్ పవర్,నవంబర్ 26**

కందుకూరు గ్రామదేవత ఆదిపరాశక్తి శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి ఆలయ అనివేటి మండప నిర్మాణపనులు వేగంగా జరుగుతున్నవి. భక్తులు తమకు తోచిన విధంగా అనివేటి మండపం నిర్మాణానికి విరాళాలు అందజేస్తున్నారు. బుధవారం కందుకూరు వాస్తవ్యులు చల్లా మధుసూదన రావు ధర్మపత్ని రమాదేవి వారి తండ్రి చల్లా రామయ్య జ్ఞాపకార్థం రూ. 25,116 విరాళాన్ని ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు పిడికిటి వెంకటేశ్వర్లు, మంచిరాజు మురళి మోహన్ కి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి ఆలయ నిర్మాణానికి సహకరించిన భక్తులకు వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలు




**ఉలవపాడు పెన్ పవర్, నవంబర్ 26**

గ్రామంలో వైఎస్ఆర్సిపి పార్టీ ఆధ్వర్యంలో 76వ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉలవపాడు లోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు నన్నం పోతురాజు , రాష్ట్ర వైఎస్ఆర్సిపి జాయింట్ సెక్రెటరీ వెలిచెర్ల ధనకోటి , వైస్ ఎంపీపీ సయ్యద్ ఫజల్ , మండల కో ఆప్షన్ షేక్ ఖాదర్ బాషా , జిల్లా బీసీ సెల్ సెక్రెటరీ కోటు కోటయ్య , జిల్లా ప్రచార కమిటీ ఉపాధ్యక్షులు కట్టా శీనువాసులు , నియోజవర్గ యువజన విభాగం అధ్యక్షులు మద్దసాని నవీన్ కృష్ణ , మండల ముస్లిం మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ దస్తగిరి , మండల ఆర్టిఐ అధ్యక్షులు షేక్ అహ్మద్ భాష , మండల పార్టీ జనరల్ సెక్రెటరీ మానం సుబ్బారావు , పార్టీ నాయకులు సన్నె బోయిన సుధాకర్ , దాసర రాము హనుమంతరావు , రమేష్ , భాష తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహం ప్రతిష్ట వేడుకల్లో వేడుకల్లో ముత్తుముల క్రిష్ణ కిశోర్





**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 26**

రాచర్ల మండలం జెల్లి వారి పుల్లల చెరువు గ్రామంలో విగ్రహ ప్రతిష్ఠ కు విచ్చేస్తున్న సందర్భంగా శ్రీశైలం ఎమ్మెల్యే ను ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి , నంది శ్రీనివాసులు ,భవనం శ్రీధర్ రెడ్డి శాలువా పూలమాలతో సాధర స్వాగతం పలికి వారితో కలిసి జె. పి చెరువు గ్రామంలో పట్టి ఓబులయ్య శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి , గిద్దలూరు తెలుగుదేశంపార్టీ నాయకులు ముత్తుముల క్రిష్ణ కిషోర్ రెడ్డి పాల్గొన్నారు గ్రామస్తులు మేళతాలలతో స్వాగతం పలికారు తదుపరి ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమ%ళి%లో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి గ్రామస్తుల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు చివరగా గ్రామస్తులు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, క్రిష్ణ కిశోర్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో రాచర్ల మండల అధ్యక్షులు కటిక యోగనంద్ , ఎంపిటిసి జెట్టి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిపి గాలయ్య ,నెమిలి గుండం రంగస్వామి దేవస్థానం చైర్మన్ సిద్ధం నరసింహులు,గ్రామపార్టీఅధ్యక్షుడు తిరుపాలయ్య ,బోళ్లవరం ఆదినారాయణ , గోపిరెడ్డి జీవనేశ్వర్ రెడ్డి,కన్నేసాని గోపాల్ , పేర్ల సుధీర్ కుమార్ రెడ్డి, నల్లబోతుల అశ్విన్ కుమార్ ,మండల జెనసేన అధ్యక్షుడు పుట్టా బాలకృష్ణ ,తురిమెళ్ళ రవి , సొంట్టం కళ్యాణ్ రెడ్డి , ఎమ్ వి సాయి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే ఇంటూరి





**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 26:**

భారత రాజ్యాంగ అమలు దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఉదయం కందుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్తల అపార త్యాగాలు, సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం సిద్దాంతాలతో దేశ ప్రజలకు అందించిన ప్రాథమిక హక్కులు, భావ ప్రకటన స్వేచ్ఛ వంటి అమూల్యమైన వరాలు భారత ప్రజాస్వామ్య ప్రగతికి బలమైన పునాది అని పేర్కొన్నారు. దేశ ప్రజలందరూ రాజ్యాంగాన్ని గౌరవించి, తమ హక్కులతో పాటు విధులు కూడా నిబద్ధతతో నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, బెజవాడ ప్రసాద్, అల్లం వెంకటేశ్వర్లు, షేక్ రూబీ, కొత్తూరి వెంకట సుధాకర్, చుండూరు శ్రీనివాసరావు, చనమాల శ్రీధర్, కళ్యాణ్, రాచగర్ల శివ, గోరంట్ల బ్రహ్మయ్యతోపాటు పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వైకాపా ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి ఘన నివాళులు



**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 26:**

భారత సార్వభౌమ,గణతంత్ర, లౌకిక,ప్రజాస్వామ్య, సౌభ్రాతృత్వ, సామ్యవాద రాజ్యాంగాన్ని ఆమోదించుకొని 76 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కందుకూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం భారత 76వ రాజ్యాంగ ఆమోద దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ కుల మత ప్రాంత భేదాలు లేకుండా సమాన హక్కులు బాధ్యతలను కల్పించిందని స్వేచ్ఛ సమానత్వం తో పాటు భావ ప్రకటన స్వేచ్ఛను అందించిందని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగ విలువలను తొక్కిపెట్టి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని వ్యక్తిగత కక్ష సాధింపుదోరణలకు పాల్పడుతు న్నారని విమర్శించారు. రాష్ట్రంలో కనీసం ప్రజాస్వామ్య హక్కులకు విలువ కూడా లేకుండా పోయిందని ఈ సందర్భంగా రాజ్యాంగం కల్పించిన హక్కులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గణేశం గంగిరెడ్డి, ముప్పవరపు కిషోర్, షేక్ రఫీ,రావులకొల్లు బ్రహ్మానందం, గేరా మనోహర్, వల్లూరి కోటేశ్వరరావు,నన్నం పోతురాజు,పాశం కొండయ్య ,యరమాల నాగభూషణం, తల్లపనేని గోపి, చెక్కా సింగయ్య, కూరపాటి వెంకట్రామిరెడ్డి, ద్రోణాదుల చైతన్య, షేక్ రహీం, శ్రీరామ కుమారస్వామి, షేక్ అబ్దుల్ కలాం, షేక్ రిజ్వాన్, జంగిలి సుబ్బారావు, శ్రీరామ.చిన మాల కొండయ్య మల్లెబోయిన.శివకృష్ణ,షేక్ సుల్తాన్, హరిబాబు, తుల్లూరి ఆదిలక్ష్మి, దేవరకొండ ఆదిలక్ష్మి, తన్నీరు ధరణి తదితరులు పాల్గొన్నారు. ముందుగా రాజ్యాంగ రూపకర్త భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## కూటమి ప్రభుత్వంలో రైతులకు ప్రతిరోజు పండుగే

### రైతుల భవిష్యత్తు బాగుండేలా పథకాలు

### గుండ్లపాలెంలో రైతన్నా మీకోసం

### కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి





**గుడ్లూరు పెన్ పవర్, నవంబర్ 26**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వంలో రైతుకు ప్రతిరోజు పండుగేనని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరావు అన్నారు. రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా గుడ్లూరు మండలం గుండ్లపాలెం గ్రామంలో బుధవారం ఆయన పర్యటించారు. రైతుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించి కరపత్రాలు అందించారు. ఎమ్మెల్యే నాగేశ్వరావు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చిన విధంగా అన్నదాత సుఖీభవ నిధులను సకాలంలో రైతులకు విడుదల చేసామని పేర్కొన్నారు. ఆధునిక వ్యవసాయ పరికరాలను సబ్సిడీపై అందిస్తున్నామని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గారు సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు అందించిన పథకాలు, సబ్సిడీలు, ఇతర వివరాలతో కూడిన కరపత్రాలను రైతులకు ఎమ్మెల్యే స్వయంగా అందించారు. వైసీపీ ప్రభుత్వం లాగా రైతులను మోసం చేయకుండా, వ్యవసాయ రంగంలో లాభాలు వచ్చేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల వ్యవసాయ అధికారి రవి కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు జొన్నలగడ్డ రమేష్, పార్టీ నాయకులు బోబ్బూరి నాగేశ్వరరావు, గ్రామ పార్టీ అనుబంధ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన పల్నాటి



**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 26**

దూబగుంటలో 76వ రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పల్నాటి చెన్నయ్య పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ భారతదేశానికి అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. భారత దేశానికి అత్యుత్తమ రాజ్యాంగాన్ని అందించిన ఘనత కూడా అంబేద్కర్ దేనని అన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# వైసిపి పార్టీ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 26 :**మద్దిలపాలెం కృష్ణ కాలేజ్ రోడ్డులోని పార్టీ కార్యాలయంలో ఈ రోజు రాజ్యాంగ దినోత్స వాన్ని పురస్కరించుకుని డా. బి.ఆర్. అంబేద్క ర్ కి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్య క్రమంలో పార్లమెంట్ రాజ్యసభ సభ్యులు గొల్ల బాబు రావు, జిల్లా పార్టీ అధ్యక్షులు కెకె రాజు కలిసి చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించా రు.రాజ్యసభ సభ్యులు గొల్ల బాబు రావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశంలోని ఆర్థిక, సామాజిక, రాజకీయ అసమానతలను తొలగించేలా రూపుదిద్దుకున్నదని పేర్కొన్నారు. ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన రాజ్యాంగం భారతదేశానిదేనని తెలిపారు. అయితే రాష్ట్రం లో నేడు రాజ్యాంగ ఉల్లంఘన జరుగుతోందని, బడుగు బలహీన వర్గాలపై కూటమి పాలన అన్యాయం చేస్తోందని విమర్శించారు.జిల్లా పార్టీ అధ్యక్షులు కెకె రాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శం అని, అంబేద్కర్ విలువలను కూటమి ప్రభు త్వం పక్కనబెడుతోందని అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాకుండా 'రెడ్‌బుక్ రాజ్యాం గం'ను రాష్ట్రంలో అమలు చేస్తున్నారని ఆరోపించారు. బడుగు బలహీన వర్గాల నిజమైన అభ్యున్నతికి వైఎస్ జగన్ చేసిన సేవలను ఆయన గుర్తుచేశారు.

ఈ కార్యక్రమంలో సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్, మళ్ళ విజయ ప్రసాద్, మొల్లి అప్పారావు, శాసన మండలి సభ్యులు వరుదు కళ్యాణి, మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ్ కుమార్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు డా. సిఎంఎ జహీర్ అహ్మద్, పిన్నమరాజు సతీష్ వర్మ, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు చెన్న దాస్, డి శ్రీనివాస్, రమణి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా రాష్ట్ర అనుబంధ అధ్యక్షులు బొల్లావరపు జాన్ వెస్లీ, ఎస్.ఎన్.కె. మహంతి, జివిఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర, జోనల్ విభాగం అధ్యక్షులు అంబటి నాగ వినాయక శైలేష్, ముట్టి సునీల్ కుమార్, తుమ్మలూరి జగదీష్ రెడ్డి, జిల్లా విభాగం అధ్యక్షులు పేడాడ రమణి కుమారి, సనపాల రవీంద్ర భరత్, బర్కత్ అలీ, కటికాల కల్పనా, కర్రి రామ రెడ్డి, పీల ప్రేమ కిరణ్, జగదీష్, శ్రీదేవి వర్మ పినంత్స, వంకాయల మారుతి ప్రసాద్, దేవరకొండ మార్కండేయులు తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సిరి వినాయక ఆలయ 23 వార్షికోత్సవం



**అల్లిపురం. పెన్ పవర్ నవంబర్ 26** సిరి వినాయక ఆలయ 23 వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ ముందుగా స్వామివారి దర్శించుకుని.. ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన అన్న దానాన్ని ప్రారంభించారు. సుమారు మూడు వేల మంది భక్తులు పరిసర ప్రాంతాల నుంచి తరలివచ్చి స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సిరి వినాయకుడి కరుణా కటాక్షాలు అందరి పైనా ఉండాలని ఆకాంక్షించారు. స్థానిక కార్పొరేటర్ కందుల నాగరాజు మాట్లాడుతూ.. తమ ప్రాంతంలో భక్తుల కొంగుబంగారంగా సిరి వినాయక స్వామి విలసిల్లు తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో సిరి వినాయక ఆలయ అభివృద్ధి సంఘం అధ్యక్షుడు



రమేష్, మహమ్మద్ సలీం , కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## దక్షిణ వైసీపీలోకి క్రిస్టియన్ మైనార్టీ నేత సొండి సుధాకర్ చేరిక

**వాసుపల్లి గణేష్ కుమార్ చేత కండువా ఆహ్వానం**



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 26 :**దక్షిణ ప్రాంతంలో వైయస్ఆర్సీపీకి మరింత బలం చేకూరేలా క్రిస్టియన్ మైనార్టీ విభాగానికి చెందిన ప్రముఖ నాయకుడు సొండి సుధాకర్ బాబు బుధవారం పార్టీ శ్రేణుల్లో చేరారు. 32వ వార్డు అధ్యక్షుడు రాజారెడ్డి సమన్వయంతో జరిగిన ఈ కార్యక్రమంలో, మాజీ ఎమ్మెల్యే మరియు దక్షిణ నియోజకవర్గ సమన్వయ కర్త వాసుపల్లి గణేష్ కుమార్ సుధాకర్ బాబుకు కండువా కప్పి అధికారికంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాట్లాడిన సుధాకర్ బాబు,కూటమి ప్రభుత్వంలో క్రిస్టియన్ మైనార్టీలపై జరుగుతున్న అన్యాయాలు తీవ్ర నిరాశ కలిగించాయని, ఆ నిరాశే వైసీపీలో చేర డానికి ప్రధాన కారణమని తెలిపారు. గతంలో జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో క్రిస్టియన్ మైనార్టీలకు ఇచ్చిన గౌరవం, అవకాశాలు, సముచిత స్థానం గుర్తుచేసుకుంటూ ఇలాంటి నాయకత్వమే రాష్ట్రానికి తిరిగి అవసరం అని వ్యాఖ్యానించారు.దక్షిణ ప్రాంతంలో ప్రజల సమస్యలు, క్యాడర్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న వాసుపల్లి గణేష్ కుమార్ వంటి నాయకుడు వైసీపీలో ఉండటం సంతోష కరం అని ఆయన అన్నారు.

వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ, పార్టీ లో చేరిన సుధాకర్ బాబుకు, ఆయనను పరిచ యం చేసిన రాజారెడ్డికి అభినందనలు తెలిపా రు. క్రిస్టియన్ మైనార్టీ సమస్యలను వైసీపీ ఎప్పటికీ నిర్లక్ష్యం చేయదని, వాటి పరిష్కారా నికి పార్టీ తరఫున బలమైన ప్రయత్నాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో సౌత్ మహిళా అధ్యక్షురా లు వాసుపల్లి బంగారమ్మ, సౌత్ అంగన్వాడీ ప్రెసిడెంట్ కొణతాల కృష్ణవేణి, వార్డు నాయ కులు మరియు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## మహోన్నత వ్యక్తి మిరియాల 14న 86వ జయంతి వేడుకలు





**శతజయంతి వరకు ప్రత్యేక కార్యక్రమాలు**


**విశాఖ పెన్ పవర్ నవంబర్ 26** :కాపుల ఆత్మగౌరవ ప్రతీక.. అన్ని సామాజిక వర్గాలను తనవిగా భావించి తెలుగునాట ఎంతో మందికి ఆపన్న హస్తం అందించిన

స్వర్గీయ మిరియాల వెంకటరావు 86వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఆహ్వాన కమిటీ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.. బుధవారం డాబా గార్డెన్స్ వి జె ఎఫ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆహ్వాన కమిటీ తరఫున జనసేన పార్టీ నాయకురాలు పసుపులేటి ఉషా కిరణ్..పసుపులేటి శేఖర్ లు మాట్లాడుతూ డిసెంబర్ 14న నగరంలోనీ వివిఎంఆర్డిఏ బాలల ప్రాంగణంలో మిర్యాల వెంకటరావు 86వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో పలువురు ముఖ్యమంత్రులు.. మంత్రులు.. ఎంతో మంది ప్రముఖులతో సన్నిహితముగా మెలగడంతో పాటు తనదైన శైలిలో సహాయ కార్యక్రమాలు నిర్వహించిన ఘనత మిరియాలకే దక్కుతుందన్నారు... ప్రతి ఏటా మిరియాల జయంతి వేడుకలను ఒక్కొక్క ప్రాంతంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది విశాఖలో నిర్వహిస్తున్నామని డిసెంబర్ 14న పలు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.. ఆరోజు ఉదయం 10 గంటల నుంచి మిరియాల వెంకటరావు చిత్రపటం వద్ద ఘనంగా నివాళులర్పించడంతోపాటు ఆయనపై రూపొందించిన ప్రత్యేక పుస్తకాన్ని కూడా ఆయన తనయుడు సీనియర్ ఐఏఎస్ అధికారి మిరియాల శేషగిరి బాబు ఇతర ప్రముఖుల చేతుల మీదుగా ఆవిష్కరించడం జరుగుతుందన్నారు.. అలాగే శత జయంతి ఉత్సవాలు నిర్వహణకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు.. అప్పటివరకు ఆయన జయంతి కార్యక్రమాలను అన్ని ప్రాంతాల్లో నిర్వహిస్తామన్నారు.. ఆహ్వాన కమిటీ తరఫున గంట్ల శ్రీనుబాబు

కే వి వి సత్యనారాయణ .. జెర్రి పోతుల మోహన్ కుమార్ లు మాట్లాడుతూ మిరియాల ఆశయ సాధనకు తామంతా కృషి చేస్తామన్నారు.. ఇప్పటికే మిరియాల పౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు..ఎంతో మందికి మార్గదర్శకంగా నిలిచిన మిరియాల భవిష్యత్ తరాలకు బాటలు వేశారన్నారు.. ఈ కార్యక్రమంలో కోటపోతుల శ్రీనివాస్ ఆకుల మురళి.. సుబ్బు విశ్వనాథ్ తదితరులతో కలిసి ఆహ్వాన కమిటీ ప్రతినిధులు అంతా మిరియాల 86 వ జయంతి వేడుకలకు సంబంధించిన గోడ పత్రిక ఆవిష్కరించారు.

## టిడిపిలో చేరిన కాకి గంగరాజు

**200 మందిని టిడిపి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే వెలగపూడి**







**విశాఖ తూర్పు,పెన్ పవర్, నవంబరు 26:**తూర్పు నియోజకవర్గం 11వ వార్డులో కూటమి ప్రభుత్వ పాలనకు ఆకర్షితులై చంద్రబాబు పరిపాలనకు మద్దతు తెలుపుతూ, తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి నాయకత్వానికి బలం చేకూరుస్తూ ప్రజా సంక్షేమం కలల సహకారం చేస్తున్న లోకేష్ నాయకత్వానికి బలపరుస్తూ 11వ వార్డుకు చెందిన సాయిరాం క్యాటరింగ్ అధినేత కాకి గంగరాజు ఆధ్వర్యంలో సుమారు 200 మంది ఎమ్మెల్యే వెలగపూడి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని సాదరంగా ఆహ్వానిస్తూ పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా గంగరాజు.మాట్లాడుతూ కుటుంబ ప్రభుత్వం ఆదేశాలు మేరకు వెలగపూడి నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి, పార్టీ ప్రవేశపెట్టిన పలు పథకాలను ప్రజల్లో చేరవేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, రాబోయే రోజుల్లో మరిన్ని చేరికలు ఉంటాయని, ఓటు మీ ప్రభుత్వం రాష్ట్రంలోనే కాకుండా వార్డుల వారీగా కూడా అందరిని సమన్వయ పరుస్తూ సమన్యాయంతో ముందుకు వెళ్తానని, పార్టీ అభివృద్ధి కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ పార్టీ వెన్నంటే నిలుస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఓమ్మి సన్యాసి రావు,11 వ వార్డ్ అధ్యక్షులు ముగడరాజారావు. వార్డ్ ఇంచార్జ్ అచ్యుత్ రావు. జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుడుగూరు గోవిందు.9, 10,11,12,13, వార్డుల అధ్యక్షులు సుబ్బరాజు,గాడు అప్పలనాయుడు,ఒమ్మి అప్పలరాజు.ఏడువాక సన్యాసిరావు.గాడి సత్యం. సీనియర్ నాయకులు బుధ అప్పారావు కృష్ణంరాజు ధర్మారావు రేఖ జ్యోతి. కెల్లా సత్యనారాయణ.సురేష్. కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు, సభ అనంతరం నిర్వహించిన భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.

## మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**- ఎంపిడివో కె.ధర్మారావు.**



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 26.**నిరుద్యోగ యువతీ, యువకులు ఉద్యోగ, ఉపాధి కోసం ఈ నెల 28న అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నందు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ తెలిపినట్లు స్థానిక ఎంపిడివో బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాలో 12 ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నాయని, టెన్త్, ఇంటర్, డిప్లొమా, డిగ్రీ, పీజీ పూర్తి చేసిన అభ్యర్థులు జాబ్ మేళాకు అర్హులని, జాబ్ మేళాలో అర్హత సాధించిన వారికి ఆయా కంపెనీల ప్రతినిధులు అక్కడికక్కడే ఆఫర్ లెటర్ లు అందజేస్తారని అన్నారు. ఈ అవకాశాన్ని మండలంలో గల నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు6302636174, 7569923256 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని ప్రకటనలో పేర్కొన్నారు.

## భారత రాజ్యాంగ రూపకర్తకు ఘన నివాళు.



**గుమ్మలక్ష్మీపురం నవంబర్ 26 పెన్ పవర్.**కురుపాం నియోజకవర్గ కేంద్రంలో బుధవారం నాడు భారత పౌరులందరికీ సమాన హక్కులు న్యాయం,స్వేచ్ఛ,సమానత్వం,సౌభ్రాతృత్వాలు కల్పించిన రాజ్యాంగం ఆమోదం పొందిన సుదినం సందర్భంగా రావాడ కూడలిలో ఉన్న రాజ్యాంగ రూపకర్త,భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని స్మరించుకుంటూ వారి విగ్రహానికి ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.డాక్టర్ అంబేద్కర్ రచించిన హక్కులను మన చట్టాలను కాపాడుకునే బాధ్యత ప్రతి పౌరుడికి మన అందరి బాధ్యత కూడ అని ఎమ్మెల్యే గుర్తు చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్పర్సన్ కద్రక కళావతి,ఎంపీడీవో ఉమామహేశ్వరి,గుమ్మలక్ష్మీపురం మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్,మాజీ సమితి అధ్యక్షురాలు వెంపటాపు భారతి,డైరెక్టర్ రంజిత్ కుమార్ నాయకో,నాయకులు రమణమూర్తి,శ్రీను, రామకృష్ణ,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రెండు గదుల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

- రెండు గదుల్లో అన్ని తరగతులు
- పెదబరడ పంచాయతీ కృష్ణాపురం
- జడ్పిటీసీ పోతురాజుబాలయ్య ప్రశ్న
- సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని హామీ



**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 26 :-** చింతపల్లి మండలం పెదబరడ పంచాయతీ పరిధి కృష్ణాపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జడ్పిటీసీ పోతురాజు బాలయ్య మాస్టారు సోమవారం సందర్శించారు. ముందుగా రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటం వద్ద పూలమాల వుంచి నివాళు లు అర్పించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులకు రాజ్యాంగ దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. తరువాత ఏర్పాటు చేసిన సమావేశంలో రాజ్యాంగ విలువలను విద్యార్థులు అవగాహన చేసుకోవాలని పిలుపునిచ్చారు. పాఠశాల పరిశీలనలో భాగంగా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన వివరంగా అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో సుమారు 203 మంది విద్యార్థులు చదువుతున్నప్పటికీ కేవలం రెండు తరగతి గదులు మాత్రమే ఉండటంతో తరగతుల నిర్వహణ తీవ్ర ఇబ్బందులకు గురవుతోందని ఉపాధ్యాయులు తెలిపారు. మొదటి తరగతి నుండి పదో తరగతి వరకు ఉన్నా రెండు గదుల్లోనే బోధన సాగటం అసాధ్యం కావడంతో వరండాలలో, ఆరుబయట పాఠాలు కొనసాగించాల్సి వస్తోందని వారు విన్నవించారు. ఈ నేపథ్యంలో బాలయ్య మాట్లాడుతూ పాఠశాల ఏర్పాటు చేసే సమయంలో సంబంధిత అధికారులు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలి. ఇలా తరగతి గదులు లేకుండా పాఠశాల నడపడం సరైంది కాదు అని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల ప్రాంగణంలో కొంత ఖాళీ స్థలం ఉండటంతో అక్కడ రేకుల షెడ్డు నిర్మిస్తే కనీసం రెండింటి తరగతులు నిర్వహించవచ్చని ఉపాధ్యాయులు కోరగా, సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని బాలయ్య హామీ ఇచ్చారు. కలెక్టర్ స్పందించకపోయినా, దాతలను సంప్రదించి రేకుల షెడ్డు నిర్మాణం కోసం నా వంతు కృషి చేస్తాను అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యు.భద్రం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పీఎంస్వనిధి పథకంలో వీధి వ్యాపారులకు రుణాల మంజూరు

మెప్మా పీడీ టీ. కనకరాజు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 26:**భారత ప్రభుత్వ ప్రధానమంత్రి స్వానిధి-2 పథకానికి సంబంధించిన స్వనిధి సంకల్ప్ అభియాన్ కార్యక్రమాన్ని డిసెంబర్ 2, 2025 వరకు దేశవ్యాప్తంగా నిర్వహించాలని కేంద్ర గృహనిర్మాణ , పట్టణాభివృద్ధి శాఖ జాయింట్ సెక్రటరీ ఆదేశించినట్లు మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ టీ. కనకరాజు వెల్లడించారు. ఈ ప్రచార కాలంలో వారానికి కనీసం ఒకసారి నగర, జిల్లా స్థాయిలో బ్యాంకు అధికారులతో ఉమ్మడి సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.


ఈ సందర్భంగా పీడీ కనకరాజు మాట్లాడుతూ, వివిధ బ్యాంకుల్లో పెండింగ్‌లో ఉన్న పీఎం స్వనిధి రుణాలను త్వరితగతిన క్లియర్ చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకుని ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు చెప్పారు. చిరు వ్యాపారులు, వీధి వ్యాపారులకు సహాయం అందించేందుకు బ్యాంకులతో సమన్వయం కొనసాగుతోందని తెలిపారు. బుధవారం తూర్పు గోదావరి జిల్లాలోని నగర పాలక సంస్థ, కొవ్వూరు, నిడదవోలు పురపాలక సంఘాల పరిధిలో స్వనిధి సంకల్ప్ అభియాన్ కార్యక్రమం నిర్వహించినట్లు వివరించారు. జిల్లాలో మొత్తం 214 యూనిట్లకు రూ. 52.30 లక్షల రుణాలు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి బుధవారం ప్రత్యేక డ్రైవ్ కొనసా గుతుందని తెలిపారు. రాజమ హేంద్రవరం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తాడితోట బ్రాంచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి పథక సంచాలకులు టీ. కనకరాజు హాజరై లబ్ధిదారులకు రుణ మంజూరు పత్రాలను అందజేశారు. అర్హత కలిగిన అన్ని చిరు వీధి వ్యాపారులు ఇటువంటి క్యాంపులకు హాజరై బ్యాంకుల ద్వారా రుణాలు పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## జె.అన్నవరంలో పీహెచ్సీ నిర్మాణానికి భూమిపూజ.



**ఏలేశ్వరం, పెన్ పవర్, నవంబర్ 26:** ఏజెన్సీ ముఖద్వారమైన ఏలేశ్వరం మండలంలోని జె. అన్నవరం గ్రామంలో పీహెచ్సీ భవన నిర్మాణం వలన గిరిజనుల కు వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ఎంపీపీ గొల్లపల్లి నరసింహ మూర్తి అన్నారు.మండలంలోని జె.అన్నవరం గ్రామంలో పీహెచ్సీ భవనం నిర్మాణానికి ఎంపీపీ నరసింహ మూర్తి బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడ్డతీగల, రాజ ఒమ్మంగి బండల గ్రామాలకు చెందిన గ్రామాలకు వైద్య సదుపాయం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రస్తుతం నిర్మించబడుతున్న పీహెచ్సీ వలన గిరిజనులకు వైద్యం అందుబాటులోకి వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జ్యోతుల పెద్దబాబు, గ్రామ టిడిపి నాయకులు అలర్క్ రాజు, సర్పంచ్ బాజంకుల కళ్యాణి, ప్రజాప్రతినిధులు,కూటమి శ్రేణులు పాల్గొన్నాయి.

# అంబేద్కర్ ఆశయాలతో ఆశ్రమ పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం





### చిత్రలేఖన పోటీలతో వేడుకలకు ప్రత్యేక ఆకర్షణ

**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 26 :-** చింతపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాల బాలురు%-%1లో బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం నవంబర్ 26న జరుపుకునే ఈ దినోత్సవాన్ని ఈసారి మరింత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామరాజు పడాల్ తెలిపారు. విద్యార్థుల్లో రాజ్యాంగ విలువలపై అవగాహన పెంపొందించేందుకు పాఠశాల ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టింది. కార్యక్రమానికి మండల విద్యా శాఖ అధికారులైన పనసల ప్రసాద్, బోడెం నాయుడు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి, విగ్రహానికి పాలాభిషేకం చేసి గౌరవ నివాళులు అర్పించారు. ఈ సందర్భం గా అధికారులు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ పాత్ర అపారమైనది. రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమానత్వం, న్యాయం, స్వేచ్ఛను హామీ ఇస్తుంది. చిన్న వయస్సు నుంచే రాజ్యాంగ విలువలను నేర్చుకుని ఆచరణలో పెట్టాలి అని సూచించారు. తరువాత ఉపాధ్యాయులు రాజ్యాంగంలోని పీఠికను చదివి వినిపించగా, విద్యార్థులు గాత్రపాఠంగా పునరావృతం చేసి కార్యక్రమానికి ప్రత్యేకతను చేర్చారు. విద్యార్థుల్లో పోటీత్మకతను పెంపొందించేందుకు రాజ్యాంగ అంశాలపై ప్రశ్నోత్తరాలు, వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విజేతలను అధికారులు అభినందించారు. పాఠశాల ప్రాంగణాన్ని రాజ్యాంగ విలువలను ప్రతిబింబించే పోస్టర్లు, అంబేద్కర్ చిత్రాలతో అలంకరించారు. విద్యార్థులు రాజ్యాంగ ప్రాముఖ్యతను తెలియజేస్తూ నినాదాలు వినిపించారు. ఉపాధ్యాయులు రాజ్యాంగంలోని హక్కులు, ప్రాథమిక విధులను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు మేలు కలిగించడంలో పారదర్శకత, సమన్వయం తప్పనిసరి




### రబీ 2025-26 సీజన్‌పై సమీక్ష లో ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 26:**రబీ 2025-26 పంట సాగు నేపథ్యంలో గోదావరి డెల్టా సిస్టం పరిధిలో నీటి లభ్యత, ఆయకట్టు, సాగు ప్రణాళికలు, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై తూర్పు గోదావరి జిల్లా నీటిపారుదల సలహామండలి సమావేశం బుధవారం ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి అధ్యక్షతన నిర్వహించారు. గోదావరి డెల్టా సిస్టం మొత్తం 8,96,507 ఎకరాలకు 93.26 టి.యమ్.సిల నీటి లభ్యత, సీలేరు, పోలవరం నిల్వలు, డిసెంబర్-మార్చి కాలంలో అంచన ఇన్ ఫ్లోస్ లను ఆమె సమీక్షించారు. నీటిపారుదల వ్యవస్థ ఆధునీకరణ, పశ్చిమ-తూర్పు డెల్టాలో చేపట్టవలసిన మరమ్మతులపై సమగ్ర దృష్టి పెట్టాలని సూచించారు. ఏజెన్సీలతో కాకుండా ఇరిగేషన్ అధికారులు స్వయంగా డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ సిద్ధం చేయాలని, ఓ అండ్ ఎం, ఆర్.ఆర్.ఆర్ ఆధునీకరణ పనులన్నీ అంతర్జిల్లా సమన్వయంతో జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఉమ్మడి తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల కలెక్టర్లు, ఇరిగేషన్ ఇంజనీర్లు కలిసి సమీక్షలు నిర్వహించినప్పుడే గోదావరి డెల్టా సంక్లిష్ట నీటి పారుదల వ్యవస్థ స్థిరత్వం సాధ్యమవుతుందన్నారు. రైతులకు మేలు కలిగించే కీలక నిర్ణయాలు అమలులో పారదర్శకత, వేగం సమన్వయం తప్పనిసరి అని స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, రబీ 2025%-%26 పంట సాగు సమయానికి అవసరమైన నీటి పంపిణీ, కాలువల సంరక్షణ , ఇంజినీరింగ్ పనుల ప్రాథమిక వివరాలను శనివారానికి సమర్పించాలని శాఖాధికారులకు ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ ఆధ్వర్యంలో రెవెన్యూ, సర్వే, ఇంజినీరింగ్ సిబ్బందిని సమన్వయం చేసి 60 రోజుల్లో సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. షట్టర్ మరమ్మతులు, బండ్ల పటిష్టత, కాటన్ మ్యూజియం నిర్వహణ వంటి అంశాల్లో దీర్ఘకాలిక పరిష్కారాల కోసం ప్రత్యేక నివేదికలు సిద్ధం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఇరిగేషన్ సూపరిం టెండింగ్ ఇంజనీ కే. గోపినాథ్ వివరాలు తెలియ చేస్తూ, గోదావరి డెల్టా సిస్టంను సంబంధించిన ఆయకట్టు, నీటి అవసరత, టి ఎం సి లభ్యత, సీలేరు%-% పోలవరం లింక్‌లను సమగ్రంగా వివరించారు. తూర్పు డెల్టా, పశ్చిమ డెల్టా, తొర్రిగెడ్డ పంప్ సిస్టం, కొవ్వాడ కాలువల కోసం 73,236 ఎకరాలకు 7.324 టి ఎం సి నీరు అవసరమని తెలిపారు. ధవళేశ్వరం బ్యారేజ్, కాలువలు, డ్రైన్లలో జరుగుతున్న ఓ ,ఎం పనులు, స్టేట్ డిజాస్టర్ నిర్వహణ నిధుల పనులు పురోగతిని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన మంజూరైన నిధులు, టెండర్ పురోగతి వంటి అంశాలు సమావేశానికి సమర్పించారు.

ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ, ఓ ,ఎం నిధులతో చేపడుతున్న షట్టర్ మరమ్మతులు నాణ్యతతో చేయాలని సూచించారు. రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ, బురద కాలువ సమస్యల వల్ల రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రస్తావించారు. తొర్రిగెడ్డ, చాగల్నాడ్, పుష్కర్ ప్రాజెక్టులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. కమర్షియల్ క్రాప్ ఏరియాలలో బండ్ల పటిష్టతను అత్యవసర ప్రాధాన్యంతో తీసుకోవాలని కోరారు.ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి, ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, గోదావరి ఘాట్ల , ధవళేశ్వరం బ్యారేజ్‌లోని 175 గేట్లలో 115 అనివార్యంగా మరమ్మతులు కావాల్సి ఉందని పేర్కొన్నారు. గత పాలకులు ఈ సూచనను నిర్లక్ష్యం చేశారన్నారు. ఈ సమావేశంలో ఈస్టర్న్ డెల్టా చైర్మన్ మూరలశెట్టి సునీల్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామ మూర్తి, ఇరిగేషన్ ఎస్ ఈ కే గోపీనాథ్, ఆర్డీవోలు ఆర్. కృష్ణ నాయక్, రాణి సుస్మిత, పలువురు ప్రజా ప్రతినిధులు, ఇరిగేషన్, రెవెన్యూ , సలహా మండలి సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యానికి కవచం



### ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

**కాకినాడ, పెన్ పవర్,నవంబర్ 26:**సార్వభౌమ, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర భారతదేశ పౌరుల హక్కులకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం రక్షణగా నిలుస్తుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు అన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రేచర్లపేటలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన స్థానిక నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడేందుకు, దేశ ఐక్యతకు భారత రాజ్యాంగమే ప్రధాన కవచమని చెప్పారు. ప్రతి పౌరుని హక్కులు, స్వేచ్ఛ, సమానత్వాన్ని కాపాడే పవిత్ర గ్రంథమని, 1949 నవంబర్ 26న ఆమోదించబడిన రాజ్యాంగం నేటికి 75 ఏళ్లు పూర్తి చేసుకోవడం చారిత్రక సందర్భమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కొల్లాబత్తుల అప్పారావు, బూరిగ ఆశీర్వాదం, ఎండీ ఖాన్, అంబటి చిన్న, పలివెల రవి అనంత కుమార్, బంగారు సత్యనారాయణ, బుంగా నాగరాజు, దౌర్ల చిట్టిబాబు, కోలా ఎల్లారావు, బొడ్డుపల్లి నాని, వరప్రసాద్, బత్తిన ఉమా, సాదే సత్తిబాబు, లిఖితపూడి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ రాజ్యాంగబద్ధంగా నడుచుకోవాలి



### ఎంపీపీ సత్యనారాయణ

**గోపాలపురం, పెన్ పవర్, నవంబర్ 26.**ప్రతి భారతీయుడు రాజ్యాంగబద్ధంగా నడుచుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని గోపాలపురం ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి జి రాజ మనోహర్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ సత్యనారాయణ, టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొర్ల పాటి రాములు హాజరయ్యారు. ముందుగా ఈ ఇరువురు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత అన్నారు. ప్రపంచంలో ఏ దేశంలో లేని విధంగా మన దేశంలో రాజ్యాంగబద్ధంగా పాలన జరగడం ఆనందదాయకమన్నారు. ప్రతి భారతీయుడికి పౌరసత్వం స్వేచ్ఛ సమానత్వం భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు టిడిపి నాయకులు జ్యేష్ట శ్రీధర్, కూనపోము ప్రసాద్ బాబు, అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారీగా పడిన కొబ్బరికాయల ధరలు

**కాకినాడ, నవంబర్ 26, పెన్ పవర్:** కొబ్బరికాయలు ధరలు పెరగడంతో రైతులు, వ్యాపారులు ఆనందంలో మునిగిపోయారు. గత నాలుగు- ఐదు నెలలుగా పెరిగిన ధరలు కొనసాగాయి. అయితే గత కొద్ది రోజులుగా ధరలు పడిపోతున్నాయి. 1000 కొబ్బరికాయలకు గతంలో రూ. 26 వేలు పలుకగా.. ఇప్పుడు రూ. 10 వేలకు వచ్చింది. దీంతో ధర మరింత తగ్గుతుందేమోనని రైతులు, వ్యాపారుల్లో ఆందోళన నెలకొంది. కాగా, పండుగలు లేకపోవడం, ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి పెరగడం వంటి కారణాలతో ధరలు తగ్గాయని చెబుతున్నారు.గత కొద్దికాలంగా కొబ్బరి ధరలు పెరుగుతూ వచ్చాయి. దీంతో కొబ్బరి రైతులు, వ్యాపారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ ఏడాది జూన్ నుంచి పెరుగుదల కనిపించింది. వెయ్యి కొబ్బరికాయలకు రూ. 26 వేల వరకు ధర పలికింది. కొబ్బరి రైతులకు కాసుల వర్షం కురిపించింది. ఇటీవల కొబ్బరికాయల ధరలు పెరగడంతో వ్యాపారులు కూడా సంతోషించారు. పెరిగిన ధరలు సుమారు 4 నెలలు కొనసాగాయి. అయితే గత కొద్ది రోజులుగా కొబ్బరి ధరలు తగ్గుతూ వస్తున్నాయి. దీంతో రైతులు, వ్యాపారుల్లో ఆందోళన నెలకొంది.కాగా, ధర పెరిగిందని.. వ్యాపారులు కూడా లక్షల్లో కొబ్బరి నిల్వ కాయలను కొనుగోలు చేసి నిల్వ చేశారు. ఈ క్రమంలో కొబ్బరి వెయ్యి కాయలు దాదాపు రూ. 10 వేలు మాత్రమే పలుకుతున్నాయి. ధర పతనం కావడంతో వ్యాపారుల్లో ఆందోళన నెలకొంది. ఒకేసారి కొబ్బరి ధర ఇంతలా పతనం కావడం ఎప్పుడూ జరగలేదని వ్యాపారులు పేర్కొంటున్నారు.కొబ్బరి ధరలు పడిపోవడానికి కొన్ని కారణాలను చెబుతున్నారు. ప్రస్తుతం ఎటువంటి పండుగలు కూడా లేకపోవడంతో కొబ్బరికి డిమాండ్ కూడా తగ్గింది. అంతేకాకుండా కర్ణాటక వంటి రాష్ట్రాల నుంచి కొబ్బరి ఎగుమతి ఎక్కువ ఉంది. దీంతో కొబ్బరి ధర పతనమైందని చెబుతున్నారు. కాగా, ధర పెరిగితేనే తాము నష్టాల నుంచి బయటపడతామని వ్యాపారులు అంటున్నారు. ఈ నేపథ్యంలో కొబ్బరి ధరలు మరింత తగ్గుతాయేమోననిఆందోళన చెందుతున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లోనే కొబ్బరి సాగు ఎక్కువగా ఉంటుంది. ఈ రెండు జిల్లాల్లో కలిపి దాదాపు 1.8 లక్షల ఎకరాల్లో కొబ్బరి సాగవుతోంది. అయితే అందులో ఒక్క కోనసీమ జిల్లాలోనే 1.10 లక్షల ఎకరాల్లో రైతులు కొబ్బరి సాగు చేస్తున్నారు. గతేడాది నుంచి కొబ్బరి ధర రూ. 10 వేలకు తగ్గడం లేదు. పచ్చికాయలతో పాటు నిల్వ కొబ్బరి కాయల ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. ఈ ఏడాది ప్రారంభంలో ఆంధ్రప్రదేశ్ మినహా మిగిలిన దక్షిణాది రాష్ట్రాలైనా తమిళనాడు, కర్ణాటక, కేరళలలో కొబ్బరి కాయల దిగుబడి భారీగా తగ్గిపోయింది. ఇది కాస్త ఆంధ్రా కొబ్బరి రైతులకు కలిసొచ్చింది. దీంతో జూన్- జులై సమయంలో ధర రూ. 22 వేలు పలికింది.ఇక లంక గ్రామాల్లో అయితే.. వెయ్యి కొబ్బరి కాయల ధర రూ. 23 వేల వరకూ పలికింది. కానీ ఇప్పుడు కొబ్బరి ధర రూ. 10 వేల దగ్గర కదలాడుతోంది. దీంతో మరింత తగ్గుతుందేమోనని రైతుల్లో ఆందోళన నెలకొంది.

# పరకామణి కేసులో ట్విస్టులు




**తిరుమల, నవంబర్ 26, పెన్ పవర్:**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కేసులు వెంటాడుతూనే ఉన్నాయి. టీటీడీ లడ్డు వివాదం నుంచి కల్తీ మద్యం కేసు వరకు వారిపై కేసులు నమోదు అవుతూనే ఉన్నాయి. అయితే గత ప్రభుత్వ హయాంలో కుంభకోణాల కంటే అధికారం కోల్పోయిన తర్వాత వైసీపీ నేతల వ్యవహార శైలి మూలంగా కేసులు నమోదవుతుండడం విశేషం. తాజాగా తిరుమల పరకామణి కేసులో టీటీడీ మాజీ అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి కి నోటీసులు ఇచ్చింది ప్రత్యేక దర్యాప్తు బృందం. విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొంది. దీంతో కరుణాకర్ రెడ్డి చుట్టూ ఉచ్చు బిగించినట్లు అవుతోంది. ఎందుకంటే ఆయన టీటీడీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడే పరకామణి ఘటన జరిగింది. అందుకే తాజాగా నోటీసులు ఇచ్చినట్లు తెలుస్తోంది.

పరకామణి చోరీ కేసులో రవికుమార్ నిందితుడు. అప్పటి విజిలెన్స్ అధికారి సతీష్ కుమార్ ఫిర్యాదుదారుడు. అయితే మధ్యలో లోక్ అదాలత్ లో ఫిర్యాదుదారుడిగా ఉన్న సతీష్ రెడ్డి కేసు రాజీ చేసుకున్నారు. దీంతో కేసు కొట్టివేతకు గురయింది. అయితే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా ప్రయోజన వ్యాజ్యం ఒకటి దాఖలు అయింది. దీంతో కోర్టు విచారణకు ఆదేశించడంతో కూటమి ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. లోతైన విచారణ జరుగుతున్న సమయంలో ఫిర్యాదు చేసి రాజీ చేసుకున్న సీఐ సతీష్ కుమార్ ను విచారించింది సిట్. రెండోసారి విచారణకు వస్తుండగా మార్గమధ్యలో ఆయన అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు.సతీష్ కుమార్ అనుమానాస్పద మృతి పై అనేక రకాల అనుమానాలు ఉన్నాయి. హత్య ఆనవాళ్లు కనిపించాయి. కానీ ఈ ఘటన జరిగిన తర్వాత భూమన కరుణాకర్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టారు. సతీష్ ది ఆత్మహత్యగా పేర్కొన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పోలీసులు హత్య కోణంలో విచారణ చేస్తుంటే ఆత్మహత్యగా ఎలా పరిగణిస్తారు అన్నది ఇప్పుడు ప్రశ్న. అలాగే టిటిడి పరకామణి నగదు చోరీకి సంబంధించిన కేసు రాజీ చేస్తుంటే టీటీడీ అధ్యక్షుడిగా ఏం చేస్తున్నారని ప్రత్యేక దర్యాప్తు బృందం అడిగే అవకాశం ఉంది. ఒకవైపు ఈ చోరీ కేసులో టీటీడీ పాత్రతో పాటు సతీష్ మరణం పై ఆత్మహత్యగా ఎందుకు మాట్లాడాల్సి వచ్చిందని.. భూమన కరుణాకర్ రెడ్డిని ప్రత్యేక దర్యాప్తు బృందం ప్రశ్నించే అవకాశం ఉంది.

# పదవుల పందరానికి సిద్ధం

**కాకినాడ, నవంబర్ 26, పెన్ పవర్:**తెలుగుదేశం పార్టీ కూటమిలో చాలామంది నేతలు ఇంకా పదవుల కోసం ఎదురుచూస్తున్నారు. వారి విషయంలో చంద్రబాబు ఎటువంటి నిర్ణయం తీసుకోవడం లేదు. రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవుల వరకు చాలామంది నేతలకు ఓకే చేశారు. అయితే వాటికి మించిన స్థాయి పదవులు ఆశిస్తున్న వారి విషయంలో మాత్రం ఎదురుచూపులు తప్పడం లేదు. ఎందుకంటే పెద్ద పెద్ద పెదవులు భర్తీ చేయడానికి ఆ సమయం రావాలి. ముఖ్యంగా రాజ్యసభ తో పాటు ఎమ్మెల్సీ పదవులను ఖాళీ అయినప్పుడు మాత్రమే భర్తీ చేయాల్సి ఉంటుంది. అయితే 2026లో భారీ స్థాయిలో ఎమ్మెల్సీలతో పాటు రాజ్యసభ ఖాళీలు ఏర్పడతాయి. తప్పకుండా అప్పుడు నేతలను సర్దుబాటు చేయాల్సి ఉంటుంది. అయితే గత ఎన్నికల్లో టిక్కెట్లు త్యాగం చేసిన వారు, పార్టీకి ప్రచారం చేసిన వారు, పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లినవారు పదవులు ఆశిస్తున్నారు. వారికి ఒక క్రమ పద్ధతిలో పదవులు ఇవ్వాల్సిన అవసరం ఉంది.సీనియర్ నేతల్లో ప్రధానంగా యనమల రామకృష్ణుడు, కేఈ కృష్ణమూర్తి, దేవినేని ఉమామహేశ్వరరావు, రాజేంద్రప్రసాద్, వంగవీటి రాధాకృష్ణ, పిఠాపురం వర్మ, బుద్ధ వెంకన్న వంటి నేతలకు సర్దుబాటు చేయాల్సి ఉంది. ఇప్పటికే అశోక్ గజపతి రాజుకు లైన్ క్లియర్ చేశారు. ఆయన హోదాకు తగ్గట్టు గవర్నర్ పదవి ఇప్పించారు. ఇప్పుడు యనమల రామకృష్ణుడు కు ఏదో ఒక పదవి ఇవ్వాల్సిన అవసరం ఉంది. అయితే ఆయన రాజ్యసభ పదవి కోరుకుంటున్నారు. ఒకసారి పెద్దల సభలో అడుగు పెట్టాలని భావిస్తున్నారు. అంటే ఈ ఏడాదిలో ఆయనకు ఛాన్స్ వచ్చినట్టే. మరోవైపు దేవినేని ఉమామహేశ్వరరావుకు సర్దుబాటు చేయాల్సిన అవసరం ఉంది. ఆయన వైసీపీ నుంచి వచ్చిన వసంత కృష్ణ ప్రసాద్ కోసం మైలవరం టికెట్ ను వదులుకున్నారు. తప్పనిసరిగా ఆయనకు ఎమ్మెల్సీ కానీ.. రాజ్యసభ కానీ ఇవ్వాల్సిన అవసరం ఉంది. రాజేంద్రప్రసాద్ సైతం పార్టీ వాయిస్ ను గట్టిగానే వినిపించారు. స్థానిక సంస్థల్లో తెలుగుదేశం పార్టీని సజీవంగా నిలబెట్టారు. రాజేంద్రప్రసాద్ తో పాటు బుద్ధ వెంకన్న లాంటి నేతలు 2014లో ఎమ్మెల్సీ పదవులు అందుకున్నారు. వారికి ఇప్పుడు అవే పదవులు ఇవ్వాల్సి ఉంది. వంగవీటి రాధాకృష్ణతోపాటు పిఠాపురం వర్మ పార్టీ కోసం త్యాగాలు చేయడమే కాదు.. కూటమి పార్టీలకు మద్దతుగా ప్రచారం చేశారు. వారికి సైతం ఎమ్మెల్సీ పదవులు సర్దుబాటు చేయాల్సి ఉంది.ఇప్పటివరకు రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవుల ఎంపిక జరిగింది. మూడు పార్టీలకు ప్రాధాన్యం దక్కింది. నేతలు నేతలు వారి స్థాయి బట్టి పదవులు కేటాయించారు. అయితే ఇప్పుడున్న మిగిలిన నేతలు అంతా రాజ్యసభ తో పాటు ఎమ్మెల్సీ పదవులు ఆశిస్తున్నవారే. ప్రస్తుతం 30 మందికి పైగా వైసీపీ ఎమ్మెల్సీలు శాసనమండలిలో ఉన్నారు. ఏడు రాజ్యసభ సీట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఉన్నాయి. ప్రాధాన్యత క్రమంలో 2028 వరకు ఇవన్నీ ఖాళీ కానున్నాయి. ఇప్పటికే ఓ ఐదు ఆరుగురు ఎమ్మెల్సీలు రాజీనామా చేశారు. కానీ చైర్మన్ ఆమోదించలేదు. అయితే పదవీ విరమణ చెందిన వారి స్థానంలో తప్పకుండా కూటమికి లభిస్తాయి. వచ్చే ఏడాది ఓ మూడు రాజ్యసభ స్థానాలతో పాటు 10 వరకు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అయ్యే అవకాశం ఉంది. అదే జరిగితే మొత్తం ఖాళీల భర్తీ జరగనుంది. వెయిటింగ్ లిస్టులో ఉన్న టిడిపి నేతలకు పదవులు లభిస్తాయి. ఆపై 13 జిల్లాల జిల్లా పరిషత్ చైర్మన్ పోస్టులు సైతం కొందరికి ఇచ్చే అవకాశం ఉంది. అలా వారందరినీ సర్దుబాటు చేస్తారు చంద్రబాబు. ఒక విధంగా చెప్పాలంటే 2026 పదవుల జాతర అని చెప్పవచ్చు.

# గ్రేటర్ అమరావతికి కేంద్రం గ్రీన్ సిగ్నల్


**విజయవాడ, నవంబర్ 25, పెన్ పవర్:**
అమరావతివిషయంలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా గత అనుభవాల దృష్ట్యా అమరావతికి చట్టబద్ధత కల్పించాలన్నది ప్రధాన డిమాండ్. అయితే ఇప్పుడు ఆ దిశగా అడుగులు పడుతున్నాయి. త్వరలో పార్లమెంట్ ముంగిటకు అమరావతి బిల్లు తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను సైతం కోరినట్లు సమాచారం. తాజాగా సిఆర్డిఏ అధికారులకు అమరావతి రైతులు కోరింది ఇదే. ఒకసారి చట్టబద్ధత కల్పిస్తే అమరావతి రాజధానిని కదిలించలేరన్నది రైతుల వాదన. దానిని గుర్తించి కేంద్ర ప్రభుత్వానికి నివేదించింది రాష్ట్ర ప్రభుత్వం. కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో వచ్చే నెలలో అమరావతి రాజధాని బిల్లు పార్లమెంట్ ముంగిటకు వచ్చే అవకాశం కనిపిస్తోంది.అమరావతిలో నవ నగరాలు నిర్మించాలన్నది చంద్రబాబు ప్రణాళిక. ప్రస్తుతం అమరావతిలో 29 పంచాయితీలే ఉన్నాయి. అయితే ఇటు విజయవాడ, అటు గుంటూరును కలుపుకొని అమరావతిని ఏకైక నగరంగా గుర్తిస్తే.. గ్రేటర్ హైదరాబాద్ గా మారుతుంది అన్నది చంద్రబాబు ఆలోచన. మొన్న ఈ మధ్యన అదే ప్రకటన చేశారు చంద్రబాబు. 29 పంచాయతీలను అమరావతిగా గుర్తించడం అనేది భావ్యం కాదని.. అమరావతి అనేది ఒక సువిశాల నగరంగా ప్రపంచానికి పరిచయం చేయాలన్నది చంద్రబాబు ప్రణాళిక. అయితే ఇప్పుడు చట్టబద్ధత కల్పించే విషయంలో ఎలా ముందడుగు వేయాలి అన్నది బాబు ముందున్న అంశం. అయితే వచ్చే ఏడాది వరకు నగరపాలక




సంస్థలతో పాటు మున్సిపాలిటీలకు పదవీకాలం గడువు ఉంది. అయితే అంతకంటే ముందే ఈ నగరాలను, పట్టణాలను, పంచాయితీలను అమరావతి కిందకు తెచ్చేందుకు చంద్రబాబు సర్కార్ ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది.గ్రేటర్ హైదరాబాద్ తరహాలో.. గ్రేటర్ అమరావతిని తెస్తే బాగుంటుందన్న అభిప్రాయం అధికార వర్గాల్లో ఉంది. ఎందుకంటే అటు విజయవాడ, ఇటు గుంటూరు మధ్య అమరావతిని అభివృద్ధి చేయాలన్నది చంద్రబాబు ప్రణాళిక. అమరావతికి ఆ రెండు నగరాలు తోడైతే ప్రపంచంలోనే ఏకైక నగరంగా నిలపవచ్చు అన్నది కూడా ఆయన ఆలోచన. అందుకే ఈ మూడు నగరాలను కలిపి ఏకైక నగరంగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తే ఎంతో బాగుంటుందని అధికారులు సైతం కీలక సూచనలు చేశారట. అయితే ఇప్పటికే కేంద్రం రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు కోరిందట. మొత్తానికి అయితే అమరావతికి చట్టబద్ధత కల్పించేందుకు అవసరమైన అడుగులు పడుతుండడం నిజంగా శుభ పరిణామం.

# కుప్పం, హిందూపురంలు రెండింటి అడ్డా

**తిరుపతి, నవంబర్ 26, పెన్ పవర్:**
తెలుగుదేశం పార్టీ ఏర్పాటయి దాదాపు నలభై రెండేళ్లయింది. అయితే ఈ రెండేళ్లలో అస్సలు ఓటమి ఎరుగని నియోజకవర్గాలు ఆంధ్రప్రదేశ్ లో రెండే రెండు ఉన్నాయి. ఒకటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గం ఒకటి కాగా, మరొకటి నందమూరి బాలకృష్ణ ప్రాతినిధ్యం వహిస్తున్న హిందూపురం నియోజకవర్గం మరొకటి. ఈ రెండు నియోజకవర్గాల్లో ఓటమి అనేది తెలుగుదేశం పార్టీకి లేదు. ఇతర పార్టీలకు ఇక్కడి ప్రజలు గెలుపు అవకాశం ఇవ్వలేదు. అభ్యర్థులు ఎందరిని మార్చినా.. పార్టీలు అనేకం పుట్టుకొచ్చినా ఈ రెండు నియోజకవర్గాల్లో మాత్రం పసుపు జెండా నాలుగు దశాబ్దాల నుంచి ఎగురుతూనే ఉంది. అలాగే రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రానప్పుడు కూడా ఇక్కడ టీడీపీ జెండా మాత్రం గెలుస్తూనే ఉంది. దీంతో పాటు ఇచ్ఛాపురం, ఉండి నియోజకవర్గాలకు కూడా అదే ట్రాక్ రికార్డు ఉంది. ఈ రెండు నియోజకవర్గాల్లో ఇప్పటి వరకూ పది సార్లు ఎన్నికలు జరిగితే ఇప్పటి వరకూ 9 సార్లు ఉండి, ఇచ్ఛాపురంలో టీడీపీ అభ్యర్థులను అక్కడి ప్రజలు గెలిపించుకున్నారు. కుప్పం నియోజకవర్గంలో 1983, 1985 ఎన్నికల్లో కుప్పం నియోజకవర్గం నుంచి ఎన్.రంగస్వామి నాయుడు గెలిచారు. ఇక 1989లో చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గంలోకి అడుగు పెట్టారు. 989, 1994, 1999, 2004, 2009, 2014, 2019, 2024 ఎన్నికలలో చంద్రబాబు నాయుడు గెలిచారు. మెజారిటీ కూడా పెద్దగా






మార్పులేకుండా గెలిచారు. కర్ణాటక, తమిళనాడుకు సమీపంలో ఉన్న ఈ నియోజకవర్గం చంద్రబాబుకు అడ్డాగా మారింది. ఇక ఇక్కడ ఎవరు పోటీ చేసినా ఓడి పోవడం ఖాయంగానే భావించి బరిలోకి దిగాల్సి వస్తుంది. అందులోనూ చంద్రబాబు నాయుడు నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా ఎన్నిక కావడంతో ఇక కుప్పం నియోజకవర్గం చంద్రబాబుకు, టీడీపీకి కేరాఫ్ గా మారింది. హిందూపురం నియోజకవర్గం కూడా అంతే. ఈ నియోజకవర్గం కర్ణాటక సరిహద్దుల్లో ఉంది. టీడీపీ ఏర్పాటయిన పదకొండు ఎన్నికల్లో టీడీపీయే గెలిచింది. 1983లో రంగనాయకులు, 1985, 1994లోనందమూరి తారక రామారావు, 1996లో నందమూరి హరికృష్ణ, 1999 లో వెంకటరాముడు, 2004లో పి. రంగనాయకులు, 2009 లో అబ్దుల్ ఘని, 2014, 2019, 2024లో నందమూరి బాలకృష్ణ వరసగా హ్యాట్రిక్ విజయాలను సాధించి నందమూరి సొంత నియోజకవర్గంగా మార్చుకున్నారు. వైసీపీ ఎన్ని ప్రయోగాలు చేసినా ఇక్కడ గెలుపు మాత్రం చిక్కడం లేదు.

# విజయసాయిరెడ్డి పార్టీ అడుగులు

**నెల్లూరు, నవంబర్ 26, పెన్ పవర్:**
రాజకీయ పార్టీ పెట్టడం సులువే. కానీ దానిని నడపటమే కష్టం. రాజీనామా చేసినంత సులువు కాదు.. పార్టీని నడపటం. అలాగే ఆంధ్రప్రదేశ్ లో రాజకీయ వాక్యూమ్ లేదు. అలాంటి చోట మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి పార్టీ పెట్టి ఏం చేయాలని భావిస్తున్నారన్నది అర్థం కాకుండా ఉంది. గతంలోనూ విజయసాయిరెడ్డి మీడియా ఛానల్ ను పెడతానని ప్రకటించారు. తాజాగా రాజకీయ పార్టీని పెడతానని చెప్పారు. అయితే రాజకీయ పార్టీ నడపాలంటే కేవలం పేరు రిజిస్ట్రేషన్ చేస్తేనే సరిపోదు. దానికి కావాల్సిన అంగ, అర్థ బలాలుండాలి. కొత్త పార్టీ పెట్టి గతంలో అనేక మంది చేతులు కాల్చుకున్న విషయాన్ని కూడా ఈ సందర్భంగా కొందరు గుర్తు చేస్తున్నారు. ఏపీలో మరొక కొత్త పార్టీ అవసరమా? అన్న చర్చ కూడా విజయసాయిరెడ్డి వ్యాఖ్యల తర్వాత నడుస్తుంది. వైసీపీకి రాజీనామా చేసిన విజయసాయిరెడ్డి తన రాజ్యసభ సభ్యత్వానికి కూడా వదులుకున్నారు. ఇంకా చాలా సమయం ఉన్నప్పటికీ కొన్ని అనివార్య కారణాల వల్ల ఆయన రాజ్యసభ పదవికి రాజీనామా చేశారు. విజయసాయిరెడ్డి మాత్రం ప్రస్తుతం ఏ



రాజకీయ పార్టీలో చేరే ఉద్దేశ్యం లేదని స్పష్టం చేశారు. అవసరం వస్తే పార్టీ ఏర్పాటు చేయడానికీ వెనకాడనని చెప్పారు. 2024 ఎన్నికల్లో వైఎస్సార్సీపీ పరాజయం తర్వాత పార్టీకి రాజీనామా చేయడానికి కారణాలు ఈ సందర్భంగా వెల్లడించారు. పలు వర్గాల నుంచి తీవ్రమైన ఒత్తిడి వచ్చినా దానికి లొంగలేదని చెప్పారు. జగన్ చుట్టూ ఉన్న కొంత మంది తప్పుదారి పట్టించడంతో పరిస్థితి మారిపోయిందని వ్యాఖ్యానించారు. కట్టుబాటు లేని వారి మాటలు నమ్మొద్దని జగన్‌కు సూచించినట్లు చెప్పారు. విజయసాయిరెడ్డి తాను రాజీనామా చేసిన తర్వాత రైతుగా మారాలనుకున్నానని, తాను వృత్తిరీత్యా చార్టెడ్ అకౌంటెంట్‌నని గుర్తుచేశారు. ఏ పార్టీ నుంచి ఆహ్వానం రాలేదని, తాను వెళ్లే ఉద్దేశ్యమూ లేదని తెలిపారు. అయితే పరిస్థితులు బలవంతం చేస్తే పార్టీ ఏర్పాటు చేయడానికి కూడా సిద్ధమేనని చెప్పారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో రెండు దశాబ్దాల స్నేహం ఉందని, ఆయనపై ఎప్పుడూ విమర్శలు చేయలేదని, భవిష్యత్తులో కూడా చేయనని విజయసాయిరెడ్డి అన్నారు. అయితే విజయసాయిరెడ్డి తాను పార్టీ పెట్టినా రాజకీయంగా ఏ మేరకు నిలదొక్కుకుంటారు? లేక పవన్ తో సత్సంబంధాలున్న కారణంతో జనసేనలో చేరతారా? అన్నది త్వరలోనే తేలనుంది. పార్టీ పెడితే చేతులు కాల్చుకున్నట్లేనన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి.

# కొత్త జిల్లాలు... కొత్త మండలాలు...

**విజయవాడ, నవంబర్26, పెన్ పవర్:**
పీలో కొత్తగా మరో మూడు జిల్లాలు ఏర్పాటు కానున్నాయి. ఈ మేరకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. మదనపల్లె, మార్కాపురం, పోలవరం జిల్లాల ఏర్పాటుకు చంద్రబాబు ఆమోదం తెలిపారు. జిల్లాల పునర్విభజనపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘంతో సీఎం చంద్రబాబు నాయుడు గత రెండు రోజులుగా సమీక్షలు జరుపుతున్నారు. అనంతరం రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా, మదనపల్లె, మార్కాపురం జిల్లాల ఏర్పాటుకు ఆమోదం తెలిపారు. అలాగే అద్దంకి, పీలేరు, బనగానపల్లె, మడకశిర, నక్కపల్లి రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా మరో మూడు జిల్లాలు ఏర్పాటు కానున్నాయి. మార్కాపురం, మదనపల్లె, పోలవరం జిల్లాల ఏర్పాటుకు సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆమోదం తెలిపారు. జిల్లాల పునర్విభజన, కొత్త మండలాల ఏర్పాటుపై నియమించిన మంత్రివర్గ ఉపసంఘంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత రెండు రోజులుగా సమీక్షలు జరుపుతున్నారు. కేబినెట్ సబ్ కమిటీ సమర్పించిన నివేదికపైనా చర్చించారు. ఈ క్రమంలోనే ఏపీలో కొత్తగా మూడు జిల్లాల ఏర్పాటుకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. రంపచోడవరం జిల్లా కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటుకు చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అలాగే ముందుగా ప్రచారంలో ఉన్నట్లుగానే మార్కాపురం, మదనపల్లె జిల్లాల ఏర్పాటుకు చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.మరోవైపు ఏపీలో కొత్తగా మరో ఐదు రెవెన్యూ డివిజన్లు కూడా ఏర్పాటు కానున్నాయి. ఈ ప్రతిపాదనకు కూడా సీఎం చంద్రబాబు అంగీకారం తెలిపారు. ప్రకాశం జిల్లాలో అద్దంకి, శ్రీసత్యసాయి జిల్లాలో మడకశిర, అనకాపల్లి జిల్లాలో నక్కపల్లి రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేయనున్నారు. అలాగే కొత్తగా ఏర్పాటు చేసే మదనపల్లె జిల్లాలో పీలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు చంద్రబాబు ఆమోదం తెలిపారు. నంద్యాల జిల్లాలో కొత్తగా బనగానపల్లె రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు అంగీకారం తెలిపారు. వీటితో పాటుగా కర్నూలు జిల్లాలోని ఆదోని మండలం విభజించేందుకు చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఆదోని మండలం విభజించి పెద్దహరివనాన్ని కొత్త మండలంగా ఏర్పాటు చేయనున్నారు.మరోవైపు రాష్ట్రంలో జిల్లాల పునర్విభజన, కొత్త రెవెన్యూ డివిజన్లు, మండలాల ఏర్పాటుపై అధ్యయనం చేసేందుకు మంత్రులు నారాయణ, వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్, బీసీ జనార్దన్‌రెడ్డి, నిమ్మల రామానాయుడుతోమంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ కమిటీ వివిధ ప్రాంతాలలో పర్యటించి అభిప్రాయాలను తెలుసుకుంది. అనంతరం నివేదిక తయారు చేసిన మంత్రుల కమిటీ ఏపీ ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. ఈ నివేదికపై సీఎం చంద్రబాబు నాయుడు గత రెండు రోజులుగా కసరత్తు చేశారు. అనంతరం మార్కాపురం ప్రజల చిరకాల కోరికను నెరవేరిస్తూ మార్కాపురం జిల్లా ఏర్పాటుచేసేందుకు అంగీకరించారు. ప్రస్తుతం అన్నమయ్య జిల్లాలో ఉన్న మదనపల్లెను కొత్త జిల్లాగా ఏర్పాటు చేయనున్నారు. అలాగే రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటుకు చంద్రబాబు పచ్చజెండా ఊపారు.

**ఏపీలో కొత్త జిల్లాలు**

మార్కాపురంద,,మదనపల్లె,,పోలవరం,ఏపీలో కొత్త రెవెన్యూ డివిజన్లు,అద్దంకి,నక్కపల్లి,పీలేరు,బనగానపల్లె,మడకశిర,కొత్త మండలం,కర్నూలు జిల్లా ఆదోని మండలంలోని పెద్దహరివనం

## CSK ప్లేయర్ ఊచకోత.. మినీ ఆక్షన్‌కు ముందు 31 బంతుల్లోనే సెంచరీ



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 మినీ ఆక్షన్ కు ముందు చెన్నై సూపర్ కింగ్స్ యువ ఆటగాడు ఉర్విల్ పటేల్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. ప్రస్తుతం జరుగుతున్న సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఈ గుజరాత్ ఆటగాడు కేవలం 31 బంతుల్లో సెంచరీ కొట్టి సూపర్ కింగ్స్ ఫ్యాన్స్ ను ఖుషీ చేశాడు. హైదరాబాద్‌లోని జింఖానా మైదానంలో సర్వీసెస్‌తో జరిగిన ఈ మ్యాచ్ లో బౌండరీల వర్షం కురిపించి 37 బంతుల్లో 119 పరుగులు చేశాడు. ఉర్విల్ ఇన్నింగ్స్ లో 10 సిక్సర్లతో పాటు 12 ఫోర్లున్నాయి. గత సీజన్ లో ఉర్విల్ పటేల్ 28 బంతుల్లోనే సెంచరీ కొట్టి ఫాస్టెస్ట్ సెంచరీ కొట్టిన భారత ప్లేయర్ గా నిలిచాడు. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన సర్వీసెస్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 182 పరుగుల భారీ స్కోర్ చేసింది. భారీ లక్ష్యాన్ని గుజరాత్ అలవోకగా ఛేజ్ చేసింది. తొలి వికెట్ కు ఉర్విల్ పటేల్, ఆర్య దేశాయ్ ఏకంగా 174 పరుగులు జోడించి జట్టును ఈజీ విక్టరీ అందించారు. ఉర్విల్ పటేల్ ఐపీఎల్ లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు తరపున ఆడుతున్నాడు. ఐపీఎల్ 2025 మధ్యలో ఈ గుజరాత్ వికెట్ కీపర్-బ్యాటర్ రూ.30 లక్షలకు చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో చేరాడు. వంశ్ బేడీ స్థానంలో ఉర్విల్ పటేల్ జట్టులోకి వచ్చాడు. గత సీజన్ లో సూపర్ కింగ్స్ తరపున

మూడు మ్యాచ్ లాడిన ఉర్విల్.. మూడు ఇన్నింగ్స్ ల్లో 68 పరుగులు చేశాడు.ఐపీఎల్ 2023లో గుజరాత్ టైటాన్స్ జట్టులో ఉన్న ఉర్విల్ పటేల్ కు ఒక్క మ్యాచ్ కూడా ఆడే అవకాశం రాలేదు. గుజరాత్‌కు చెందిన వికెట్ కీపర్-బ్యాటర్ ఉర్విల్ పటేల్.. 2024 సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీలో 28 బంతుల్లోనే త్రిపురపై సెంచరీ కొట్టి ఇండియన్ క్రికెట్ చరిత్రలోకి ఫాస్టెస్ట్ సెంచరీ కొట్టిన బ్యాటర్ గా చరిత్ర సృష్టించాడు. అంతే కాదు ఈ సెంచరీ గాలివాటం కాదని నిరూపిస్తూ ఆ తర్వాత జరిగిన మ్యాచ్ లో 36 బంతుల్లోనే సెంచరీ చేసి ఆశ్చర్యపరిచాడు. దీంతో ఉర్విల్ పటేల్ ను రూ. 30 లక్షలకు CSK తమ జట్టులోకి చేర్చుకుంది.

## సౌతాఫ్రికాపై వైట్ వాష్.. పాకిస్థాన్, శ్రీలంక కంటే వెనక పడిన టీమిండియా



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025-27 లేటేస్ట్ పాయింట్స్ టేబుల్ లో టీమిండియా ఐదో స్థానికి పడిపోయింది. బుధవారం (నవంబర్ 26) గౌహతి వేదికగా సౌతాఫ్రికాతో ముగిసిన రెండో టెస్టులో ఘోర ఓటమి తర్వాత నాలుగో స్థానంలో ఉన్న టీమిండియా ఐదో స్థానానికి పడిపోయింది. సౌతాఫ్రికాతో రెండు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ కు ముందు మూడో స్థానంలో ఉన్న భారత జట్టు రెండు టెస్టులు ఓడిపోయి క్లీన్ స్వీప్ కావడం వలన రెండు స్థానాలు దిగజారి ఐదో ర్యాంక్ తో సరిపెట్టుకుంది. ఇండియా (48.15) పాయింట్ల శాతం 50 శాతం కంటే తక్కువగా ఉంది. టీమిండియా ఓటమి పాకిస్థాన్ కు కలిసొచ్చింది. ఇండియా ఐదో స్థానానికి పడిపోవడంతో పాకిస్థాన్ నాలుగో స్థానానికి చేరుకుంది.ఇండియాను క్లీన్ స్వీప్ చేసిన సౌతాఫ్రికా రెండో స్థానికి చేరుకుంది. తొలి టెస్టుకు ముందు నాలుగో స్థానంలో ఉన్న సఫారీలు టీమిండియాపై 2-0తో విజయం సాధించడంతో 75 శాతం పాయింట్ల శాతంతో టాప్-2కు దూసుకెళ్లారు. వెస్టిండీస్‌పై ఆస్ట్రేలియా జూలై నెలలో మూడు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ను 3-0 తేడాతో విజయం సాధించిన తర్వాత.. ఇటీవలే యాషెస్ లో తొలి టెస్ట్ గెలుపుతో 100 శాతం విజయాలతో అగ్రస్థానంలో కొనసాగుతుంది. శ్రీలంక మూడో స్థానంలోనే కొనసాగుతోంది. ఇంగ్లాండ్ ఆరు, బంగ్లాదేశ్ ఏడో స్థానంలో నిలిచాయి. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ సైకిల్‌లో 5 టెస్టు మ్యాచ్ లాడిన విండీస్ జట్టు ఐదు మ్యాచ్ ల్లోనూ ఘోరంగా ఓడిపోయింది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ లో భాగంగా ఇంగ్లాండ్ తో ఐదు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ను 2-2 తో సమం చేసుకొని మూడో స్థానంలో నిలిచిన టీమిండియా.. ఆ తర్వాత వెస్టిండీస్ పై రెండు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ను 2-0తో క్లీన్ స్వీప్ చేసి మూడో స్థానాన్ని మరింత పదిలం చేసుకుంది. విండీస్ పై రెండో టెస్టులో విజయం తర్వాత పాయింట్ల శాతం (%ూజు%) 55.56 నుండి 61.90కి పెరిగింది. సౌతాఫ్రికాపై రెండు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ను వైట్ వాష్ కావడంతో ఐదో స్థానానికి పడిపోయింది. ఇండియా ఇప్పటివరకు డబ్ల్యూటీసిలో 9 టెస్ట్ మ్యాచ్ లాడింది. వీటిలో నాలుగు గెలిచి నాలుగు మ్యాచ్ ల్లో ఓడిపోయింది. ఓవరాల్ గా 48.15 పాయింట్లతో ఐదో స్థానంలో ఉంది.

## పాకిస్థాన్ కాదు ఆ జట్టునే వరల్డ్ కప్ ఫైనల్లో ఓడించాలి: టీమిండియా కెప్టెన్




**హైదరాబాద్ పెన్ పవర్:** 2023 వన్డే వరల్డ్ కప్ ఫైనల్లో టీమిండియా ఓటమిని అభిమానులు ఇప్పటికీ జీర్ణించుకోలేకపోతన్నారు. ఫామ్ లో ఉన్న మన ఆటగాళ్లు సొంత గడ్డపై ఈ సారి కప్ కొట్టడం గ్యారంటీ అనుకున్న ఫ్యాన్స్ కు నిరాశే మిగిలింది. అంచనాలకు తగ్గట్టుగానే ఫైనల్ కు వెళ్లిన రోహిత్ సేన ఆస్ట్రేలియా అడ్డంకిని అధిగమించలేకపోయింది. వరుసగా 10 మ్యాచ్ ల్లో గెలిచి రాయల్ గా ఫైనల్లో అడుగుపెట్టినా తుది సమరంలో ఆస్ట్రేలియా చేతిలో అనూహ్యంగా ఓడిపోయారు. అహ్మదాబాద్ నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో ఆస్ట్రేలియా 6 వికెట్ల తేడాతో భారత్ పై గెలిచి ఆరోసారి ప్రపంచ ఛాంపియన్ గా అవతరిందింది.

2023 వన్డే వరల్డ్ కప్ ఫైనల్ ఓటమిపై టీమిండియా టీ20 కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ రివెంజ్ తీర్చుకునే ఆలోచనలో ఉన్నాడు. మంగళవారం (నవంబర్ 25) టీ20 ప్రపంచ కప్ షెడ్యూల్, వేదికలను ప్రకటించిన కార్యక్రమంలో సూర్యకుమార్ యాదవ్ కు "వరల్డ్ కప్ ఫైనల్ ఎవరితో ఆడాలనుకుంటున్నారు" అనే ప్రశ్న ఎదురైంది. దీనికి సూర్య స్పందిస్తూ ఆస్ట్రేలియా ఫైనల్ కు రావాలి. అహ్మదాబాద్ లోని నరేంద్ర మోడీ స్టేడియంలో ఓడించాలి అని తన అభిప్రాయాన్ని తెలిపాడు. మరోవైపు రోహిత్ శర్మ గతం గతమే. ఖచ్చితంగా ఇండియా ఫైనల్స్ కు వచ్చి టైటిల్ గెలవాలని రోహిత్ చెప్పుకొచ్చాడు. ఐసీసీ మెన్స్ టీ20 వరల్డ్ కప్%-%2026 షెడ్యూల్‌ను మంగళవారం (నవంబర్ 25) రిలీజ్ చేసింది. ఇండియా, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిచ్చే ఈ మెగా టోర్నీ వచ్చే ఏడాది ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు జరగనుంది. ఎప్పుడూ లేని విధంగా టోర్నీలో 20 జట్లు తొలిసారి తలపడుతున్నాయి. టోర్నీ ఇండియాలో జరగనుండడంతో భారీ హైప్ నెలకొంది. గ్రూప్%-%ఎలో ఇండియా, పాకిస్తాన్, అమెరికా, నెదర్లాండ్స్, నమీబియా ఉన్నాయి. గ్రూప్%-%బిలో శ్రీలంక, ఆస్ట్రేలియా, ఐర్లాండ్, జింబాబ్వే, ఒమన్ ఉన్నాయి. అంచనాలకు తగ్గట్టు ఆడితే ఇండియా, ఆస్ట్రేలియా జట్లు ఫైనల్ కు రావొచ్చు. ఒకవేళ ఆస్ట్రేలియా ఫైనల్ కు వస్తే టీమిండియా రివెంజ్ తీర్చుకుంటుందో లేదో చూడాలి.

## కీర్తి సురేష్.. ఇది ఊహించలేదుగా!



స్టార్ హీరోయిన్, ముద్దుగుమ్మ కీర్తి సురేష్ గురించి ఎంత చెప్పినా తక్కువే. తన అందం, అభినయంతో స్పెషల్ ఫ్యాన్ బేస్ ను సొంతం చేసుకున్న అమ్మడు బ్యూటీనెస్ కు ఎవరైనా ఫిదా అవ్వాల్సిందే. ఎంతో మంది మదిని దోచుకున్న బ్యూటీకి టాలీవుడ్, కోలీవుడ్ తోపాటు బాలీవుడ్ లో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందని చెప్పాలి.అయితే సోషల్ మీడియాలో కీర్తి సురేష్ యమా యాక్టివ్. ఎప్పటికప్పుడు కొత్త కొత్త పోస్టులు పెడుతుంటారు. నయా ఫోటో షూట్ ను షేర్ చేసే అమ్మడు.. రీసెంట్ గా ఊహించని లుక్ లో కనిపించారు. ట్రెండీ డ్రెస్ లో దిగిన పిక్స్ ను షేర్ చేయగా.. అవి ఇప్పుడు నెట్టింట ఫుల్ వైరల్ గా మారాయి. తెగ చక్కర్లు కొడుతున్నాయి.తన అప్ కమింగ్ మూవీ రివాల్వర్ రీటా ప్రమోషన్స్ లో భాగంగా.. ఎల్లో కలర్ లో తీసుకున్న ఫోటోలు పోస్ట్ చేశారు కీర్తి సురేష్. దీంతో పిక్స్ సూపర్ అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. మేడమ్ అదరిపోయాయి పిక్స్ అంటూ సందడి చేస్తున్నారు. క్యాప్షన్ కూడా బాగుందని సినీ ప్రియులు చెబుతున్నారు.మోడ్రన్ లుక్ వావ్ అనిపించేలా ఉందని అంటున్నారు. అయితే రీటా రివాల్వర్ మూవీతో కీర్తి సురేష్.. మరికొద్ది రోజుల్లో వరల్డ్ వైడ్ గా థియేటర్స్ లో సందడి చేయనున్నారు. నవంబర్ 28వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్నారు. తెలుగు, తమిళ భాషల్లో విడుదల అవుతున్న ఆ సినిమా.. యాక్షన్ %డ% కామెడీ కథతో రూపొందుతున్నట్లు ట్రైలర్ ద్వారా అర్థమవుతోంది.అదే సమయంలో తెలుగులో అనేక సినిమాలతో అందరినీ ఆకట్టుకున్న అమ్మడు.. ఇప్పుడు చిన్న గ్యాప్ తర్వాత మళ్లీ టాలీవుడ్ లో సందడి చేయనున్నారు. స్టార్ హీరో విజయ్ దేవరకొండతో వర్క్ చేస్తున్నారు. రవికిరణ్ కోలా దర్శకత్వం వహిస్తున్న రౌడీ జనార్ధన్ మూవీలో విజయ్ సరసన ఫిమేల్ లీడ్ రోల్ లో యాక్ట్ చేస్తున్నారు.ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఆ సినిమాను నిర్మిస్తుండగా.. ఆయన నిర్మాణంలో మరో మూవీలో కూడా కీర్తి యాక్ట్ చేయనున్నారని తెలుస్తోంది. బలగం మూవీతో సూపర్ హిట్ అందుకున్న వేణు ఎల్దండి డైరెక్ట్ చేయనున్న ఎల్లమ్మ సినిమాలో నటిస్తారని ప్రచారం జరుగుతోంది. కానీ ఆ సినిమాపై ఇంకా ఎలాంటి అప్డేట్ రాలేదు. మరి అప్ కమింగ్ మూవీస్ తో కీర్తి ఎలాంటి హిట్స్ అందుకుంటారో వేచి చూడాలి.






Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2230, editorpenpower@gmail.com